



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక :27 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : శ్రీకాకుళం సోమవారం 9 ఫిబ్రవరి 2026 వెల : 5/-రూ ॥
VOLUME :1 ISSUE : 27 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : SRIKAKULAM MON 9 FEBRUARY 2026 PRICE : 5/- RS
Simultaneously Published form Srikakulam,Ongole,Visakhapatnam,Kakinada,West Godavari,Bapatla,Narasarao Peta, Ongole, SPSR Nellore, Tirupati, Chittor, YSR Kadapa,Circulated by : manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur,Kurnool,Anantapur

## దేవరపల్లి ఆశ్రమ బాలుర హాస్టల్ ఘటనపై
# సీఎం సీరియస్..
# కఠిన చర్యలకు ఆదేశం

- గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్... విచారణకు ఆదేశించిన సీఎం చంద్రబాబు
- దేవరపల్లి గిరిజన ఆశ్రమ హాస్టల్‌లో ఫుడ్ పాయిజనింగ్
- 92 మంది విద్యార్థులకు వాంతులు, కడుపునొప్పి
- ఘటనపై విచారణకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం
- బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని సీఎం హెచ్చరిక
- విద్యార్థులందరి ఆరోగ్యం నిలకడగా ఉందని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లోని పోలవరం జిల్లాలో గల ఓ ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్ ఘ టన తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనలో 92 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన నేపథ్యంలో ముఖ్య మంత్రి చంద్రబాబు విచారణకు ఆదేశించారు. బాధ్యులుగా తేలిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. సోమవారం లోగా దీనిపై సమగ్ర నివేదిక సమర్పించాలని అధికా రులను ఆదేశించారు. వివరాల్లోకి వెళ్తే.. పోలవరం జిల్లా రంపచోడవరం మండలం దేవరపల్లిలోని ఆశ్ర మ బాలుర వసతి గృహంలో శనివారం ఈ ఘటన చోటుచేసుకుంది. ఆదివారం ముఖ్యమంత్రి కార్యాల య (సీఎంవో) అధికారులతో చంద్రబాబు సమీక్షా సమావేశం నిర్వహించి వివరాలు తెలుసుకున్నారు. శనివారం ఉదయం అల్పాహారం తిన్న తర్వాత 92 మంది విద్యార్థులకు వాంతులు, కడుపునొప్పి, జ్వరం, విరేచనాలు వంటి లక్షణాలు

- మిగతా 2లో



## మన సైన్యం దెబ్బతీసిన ఎయిర్ బేస్ లో పాక్ మరమ్మతులు

- ఆపరేషన్ సిందూర్ లో పాక్షికంగా దెబ్బతిన భొలారీ ఎయిర్ బేస్
- మరమ్మతుల్లో భాగంగా హ్యాంగర్‌ను తొలగిస్తున్న దృశ్యాలు వైరల్
- ఐఏఎఫ్ దాడుల్లో తమకు ఎలాంటి నష్టం వాటిల్లలేదన్న పాక్

- మిగతా 2లో



## చెన్నైలో వైఎస్ జగన్ సందడి..

### ఒకే వేదికపై రాజకీయ, సినీ దిగ్గజాల భేటీ

- జగన్ ను ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్న సూర్య, కార్తీ...
- చెన్నైలో తన బంధువు వివాహానికి హాజరైన జగన్
- అదే వేడుకకు విచ్చేసిన సూర్య, కార్తీ
- జగన్ ను మర్యాదపూర్వకంగా పలకరించిన కోలీవుడ్ బ్రదర్స్

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చెన్నై పర్యటన అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. జగన్ సోదరుడు వైఎస్ సునీల్ రెడ్డి కుమారుడి వివాహ వేడుకకు హాజరైన ఆయన, అక్కడ తమిళనాడు రాజకీయ, సినీ ప్రముఖులతో ఆత్మీయంగా గడిపారు. ఈ వేడుకలో తమిళగ వెట్రి కళగం అధినేత, నటుడు దళపతి విజయ్‌తో జగన్ ముచ్చటించిన దృశ్యాలు ఇప్పుడు సోషల్

- మిగతా 2లో



## మంచు విష్ణుకు నోటీసులు

- విద్యార్థుల కిడ్నాప్ కేసులో నటుడు మంచు విష్ణుకు పోలీసుల నోటీసులు
- ఈ కేసులో ఏ2గా విష్ణు, ఏ3గా మోహన్ బాబుపై కేసు నమోదు
- విచారణకు హాజరు కావాలని చంద్రగిరి పోలీసులు ఆదేశం
- యూనివర్సిటీ పీఆర్వో సహా పలువురిని ఇప్పటికే అరెస్ట్ చేసిన పోలీసులు
- విష్ణు, మోహన్ బాబులను అరెస్ట్ చేయాలని విద్యార్థి సంఘాల డిమాండ్

- మిగతా 2లో

## 1.25 కోట్ల మంది హిందువులు పోరాడాలని నిర్ణయించుకుంటే...!

- ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కీలక వ్యాఖ్యలు
- బంగ్లా హిందువుల పోరాటానికి ప్రపంచ హిందువుల మద్దతు ఉంటుందన్న భగవత్
- ముంబైలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా వ్యాఖ్యలు
- బంగ్లాలో మైనారిటీలపై పెరిగిన హింసపై ఆందోళన
- భారత్‌ను ఎవరూ బలహీనపరచలేరని స్పష్టీకరణ
- జనాభా మార్పులపై గత ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శ



- మిగతా 2లో

## పొలాల్లో కూలిపోయిన విమానం... ముందే దూకేసిన కెప్టెన్, ట్రైనీ పైలట్!

- కర్ణాటకలోని విజయపుర జిల్లాలో కూలిన శిక్షణా విమానం
- ఇంజిన్‌లో సాంకేతిక లోపమే ప్రమాదానికి కారణమని ప్రాథమిక అంచనా
- ప్రమాదంలో కెప్టెన్, ట్రైనీ పైలట్‌కు గాయాలు
- కలబురగి నుంచి బెలగావి వెళుతుండగా ఘటన

కర్ణాటకలో ఆదివారం ఓ ప్రైవేట్ శిక్షణా విమానం కుప్పకూలింది. విజయపుర జిల్లాలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఇంజిన్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో విమానం పొలాల్లో క్రాష్

- మిగతా 2లో





## విమర్శలు ఎదురైనప్పుడల్లా లడ్డూ అంశాన్ని వాడుకుంటున్నారు

- సిట్ నివేదికలో ఎలాంటి ఆధారాలు లేవని తేలినా తప్పుడు ప్రచారం చేస్తున్నారన్న కన్నబాబు
- రాజకీయాల కోసం తిరుమల పవిత్రతను దెబ్బతీస్తున్నారని ఆగ్రహం
- తమ హయాంలోనే 3,000 ఆలయాలు నిర్మించామని వెల్లడి
- తప్పుడు ఆరోపణలపై ప్రశ్నిస్తే దాడులు, అక్రమ కేసులు పెడుతున్నారని వ్యాఖ్యలు

- మిగతా 2లో

## సిద్ధిపేట జిల్లాలో పెద్దపులి కలకలం... వరుసగా పశువులపై దాడులు!

- సిద్ధిపేట జిల్లాలో పశువులపై పులి దాడులు
- తాజాగా ఐదు దూడలను చంపివేయడంతో భయాందోళనలు
- పులిని పట్టుకునేందుకు అటవీ శాఖ ముమ్మర యత్నాలు
- పొలాలకు ఒంటరిగా వెళ్లొద్దని ప్రజలకు హెచ్చరిక
- ఈ పులి మహారాష్ట్ర నుంచి వచ్చినట్లు అధికారుల అనుమానం

తెలంగాణలోని సిద్దిపేట జిల్లాలో ఓ పెద్దపులి సృష్టిస్తున్న భయాందోళనలు కొనసాగుతున్నాయి. వరుసగా పశువులపై దాడి చేస్తూ వాటిని చంపుతుం డటంతో స్థానిక గ్రామాల్లో తీవ్ర కలకలం రేగింది. ఈ పులిని పట్టుకునేందుకు అటవీ శాఖ అధికారులు తమ ఆపరేషన్‌ను ముమ్మరం చేశారు

- మిగతా 2లో



## లడ్డు వివాదంపై ప్రతి హిందూ భక్తుడు ధైర్యంగా మాట్లాడాలి



- లడ్డూపై మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదన్న మంత్రి నాదెండ్ల
- అయోధ్య లడ్డూలకు ప్రత్యేక నెయ్యి వాడటమే కల్తీకి నిదర్శనం
- మఠాధిపతులు, ధార్మిక పెద్దలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించాలి

తిరుమల లడ్డు నెయ్యి కల్తీ వివాదంపై ప్రతి హిందూ భక్తుడు ధైర్యంగా ముందుకు వచ్చి మాట్లాడాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు.

- మిగతా 2లో

## "నామ్ నరేందర్... కామ్ సరెండర్"

### ప్రధాని మోదీపై షర్మిల విమర్శనాస్త్రాలు

- అమెరికాతో ప్రధాని మోదీ ఒప్పందంపై వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు
- ఇది గ్రేట్ డీల్ కాదు, దేశానికి బ్లాక్ డీల్ అని వ్యాఖ్య
- అమెరికా బ్లాక్ మెయిల్‌కు తలొగ్గి దేశ ప్రయోజనాలను తాకట్టు పెట్టారని ఆరోపణ
- సున్నా సుంకాలతో స్వదేశీ పరిశ్రమలకు, రైతులకు తీవ్ర నష్టమని ఆందోళన
- ఒప్పందం పూర్తి వివరాలను వెంటనే బయటపెట్టాలని డిమాండ్



- మిగతా 2లో

## కులం అనేది పుట్టుకతో వచ్చే విషయం, ఎంపిక చేసుకునేది కాదు

- కులాలను కలపడమే జనసేన సిద్ధాంతమని నాగబాబు స్పష్టీకరణ
- అనకాపల్లి, వైజాగ్ సౌత్ సీట్ల కేటాయింపే ఇందుకు నిదర్శనమన్న ఎమ్మెల్సీ
- కాపులకు వైసీపీ చేసిన అన్యాయంపై ఆ పార్టీ నేతలు ఎందుకు మాట్లాడరని ప్రశ్న
- అంబటిని ఐకాన్‌గా చూపడం వల్లే వైసీపీ నష్టపోయిందని విమర్శ
- పాత చింతకాయ పచ్చడి రాజకీయాలు చేస్తే 11 సీట్లు కూడా రావని హెచ్చరిక



- మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

# క్యాన్సర్‌ను ఓడిద్దాం

మనదేశంలో క్యాన్సర్ పెద్ద సమస్యగా మారింది. ఏటా 15 లక్షలకు పైగా కొత్త కేసులు నమోదవుతున్నాయి. రోజురోజుకీ జనాభా, వృద్ధుల సంఖ్య, పట్టణీకరణ, జీవనశైలి మార్పులు పెరుగుతున్న తరుణంలో ఇవి మరింత భారంగా పరిణమించటం ఖాయంగా కనిపిస్తోంది. క్యాన్సర్ మరణాలూ ఎక్కువయ్యే ప్రమాదముంది. మరి దీన్ని ఓడించే మార్గమే లేదా? క్యాన్సర్‌పై అవగాహన పెంచుకుంటే ఇది సాధ్యమే. నివారణ మార్గాలతో రాకుండా చూసుకోవచ్చు. హెచ్చరిక సంకేతాలతో ముందే గుర్తించొచ్చు. ఇప్పుడు అత్యాధునిక చికిత్సలూ భరోసా కల్పిస్తున్నాయి. క్యాన్సర్‌ను ఎదుర్కోవటానికి మానసికంగా దృఢంగా ఉండటమూ ముఖ్యమే. వరల్డ్ క్యాన్సర్ డే సందర్భంగా వీటిన్నింటిపై సమగ్ర కథనం మీకోసం. అధునాతన చికిత్సల పుణ్యమాని ఇప్పుడు ఎంతోమంది క్యాన్సర్ నుంచి బయటపడుతున్న మాట నిజమే అయినా దీన్ని నివారించుకోవటంలోనే ఉంది అసలు విజ్ఞత. క్యాన్సర్లను తగ్గించుకోవటానికి సమర్థమైన, చవకైన, సుస్థిరమైన వ్యూహం ఇదేనన్నా అతిశయోక్తి కాదు. అందువల్ల జబ్బు వచ్చాక చికిత్స తీసుకోవటం కన్నా నివారించుకోవటం మీద దృష్టి సారించేలా చూడటం ప్రధానం. ప్రజలతో పాటు ప్రభుత్వాలు, సంస్థలూ కలిసి కట్టుగా పనిచేస్తేనే ఇది సాధ్యమవుతుంది.

**నివారణే ప్రధానం**

ఆశ్చర్యంగా అనిపించినా సుమారు 40-50% క్యాన్సర్లు నివారించుకోదగ్గవే. జీవనశైలిని మార్చుకోవటం, టీకాలు తీసుకోవటం, తొలిదశలో గుర్తించటం, పర్యావరణ పరిరక్షణ ఇందులో కీలక పాత్ర పోషిస్తాయి. మనదేశంలో చాలామందిలో ముదిరిన తర్వాతే క్యాన్సర్ బయటపడుతుండటం, మారుమూల ప్రాంతాల్లో వైద్య సదుపాయాలు అంతగా అందుబాటులో లేకపోవటం వంటి పరిస్థితుల నేపథ్యంలో నివారణ చర్యలతో ఎంతోమంది ప్రాణాలను కాపాడుకోవచ్చు. క్యాన్సర్‌తో బాధపడకుండా చూసుకోవచ్చు. వైద్య ఖర్చులను గణనీయంగా తగ్గించుకోవచ్చు. కాబట్టి నివారించుకోదగిన ప్రధానమైన క్యాన్సర్ ముప్పు కారకాల గురించి తెలుసుకొని ఉండటం మంచిది.

**పొగాకు వాడకం – ముఖ్యమైన కారణం**

పొగాకు ఏ రూపంలోనైనా హానికరమే. సిగరెట్లు, చుట్టలు, బీడీలు కాల్చినా.. గుట్కా, జర్దా, ఖైనీ నమిలినా క్యాన్సర్ ముప్పు కొని తెచ్చుకున్నట్టే. మనదేశంలో మూడింట ఒకవంతు క్యాన్సర్లకు పొగాకే కారణం. నోరు, గొంతు, నాలుక, ఊపిరితిత్తులు, అన్నవాహిక, మూత్రాశయ క్యాన్సర్లకూ పొగాకు వాడకానికీ బలమైన సంబంధం ఉంది.

పొగ తాగొద్దు, పొగాకు నమలొద్దు. అలవాటుంటే వెంటనే మానెయ్యాలి.

పొగాకు వాడకాన్ని నిషేధించే చట్టాలను కచ్చితంగా అమలు చేయాలి.

బడులు, సమాజంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.

పొగ మానెయ్యటానికి కౌన్సెలింగ్, తోడ్పాటు ఇవ్వాలి.

**ఆరోగ్యకర ఆహారం, వ్యాయామం కీలకం**

క్యాన్సర్ నివారణకు తోడ్పడే జీవనశైలి మార్పుల్లో అతి ముఖ్యమైనవి ఇవే. మాంసం, చక్కెర, ఉప్పు ఎక్కువగా తినటం.. పండ్లు, కూరగాయలు తక్కువగా తినటం వల్ల పెద్ద పేగు, రొమ్ము, జీర్ణాశయ క్యాన్సర్లు తలెత్తే అవకాశముంది. వ్యాయామం, శారీరక శ్రమ తగ్గినా క్యాన్సర్ల ముప్పు పెరుగుతుంది.

పండ్లు, కూరగాయలు, నిండు గింజ ధాన్యాలు, పప్పులతో కూడిన సమతులాహారం తీసుకోవాలి. పండ్లు, కూరగాయల్లో క్యాన్సర్ నిరోధకాలు ఎక్కువగా ఉంటాయి. మాంసాహారులు మాంసం తగ్గించుకోవాలి.

బాగా శుద్ధిచేసి తయారుచేసిన ఆహార పదార్థాలు, తీపి పానీయాలు, కొవ్వు పదార్థాలు పరిమితం చేసుకోవాలి.

వీలైనంత వరకూ ఉడికించిన పదార్థాలు తినాలి. వేపుళ్లు తగ్గించుకోవాలి.

రోజూ కనీసం అరగంట వ్యాయామం చేయాలి.

శరీర బరువు అదుపులో ఉంచుకోవాలి.

**మద్యం – పెద్ద శత్రువు**

**మద్యం క్యాన్సర్ కారకం. ఇది కాలేయం, రొమ్ము, నోరు, గొంతు, అన్నవాహిక క్యాన్సర్లకు దారితీస్తుంది.**

మద్యం జోలికి వెళ్లొద్దు. అలవాటుంటే పరిమితం చేసుకోవాలి.

మద్యంతో ముంచుకొచ్చే ముప్పుల మీద ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలి.

**టీకాలు – ఒక అభయం**

మనదేశంలో కొన్నిరకాల ఇన్‌ఫెక్షన్లు క్యాన్సర్లు తలెత్తటంలో పెద్ద పాత్ర పోషిస్తున్నాయి. హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ)తో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్.. హెపటైటిస్ బి, సితో కాలేయ క్యాన్సర్.. హెలికోబ్యాక్టర్ పైలోరీతో జీర్ణాశయ క్యాన్సర్లు వస్తున్నాయి. అదృష్టం కొద్దీ హెచ్‌పీవీ, హెపటైటిస్ బి నివారణకు టీకాలు అందుబాటులో ఉన్నాయి.

యుక్తవయసు అమ్మాయిలందరికీ హెచ్‌పీవీ టీకా ఇప్పించాలి. వీలైతే అబ్బాయిలకూ ఇప్పించటం మంచిది.

సార్వత్రిక హెపటైటిస్ బి టీకా కార్యక్రమాన్ని అమలు చేయాలి.

సూదులు ఇవ్వటం, తీసుకోవటం, రక్త పరీక్షల విషయంలో సురక్షిత విధానాలు పాటించాలి.

దీర్ఘకాల ఇన్‌ఫెక్షన్లకు ముందుగానే చికిత్స తీసుకోవాలి.

**పర్యావరణ, వృత్తిపర అంశాలు**

గాలి కాలుష్యం, పురుగు మందుల ప్రభావం, పారిశ్రామిక రసాయనాలు, పనిచేసే చోట సురక్షితంగా లేకపోవటం వంటివీ క్యాన్సర్ ముప్పు పెరిగేలా చేస్తాయి. ముఖ్యంగా ఊపిరితిత్తి, చర్మ క్యాన్సర్లు వచ్చే ప్రమాదం ఎక్కువ.

కాలుష్యాన్ని కట్టడి చేయటానికి కఠినమైన చర్యలు తీసుకోవాలి.

పరిశ్రమలు, ఆఫీసుల్లో భద్రత నియమాలు పాటించాలి.

అవసరమైన చోట మాస్కుల వంటివి ధరించే ఏర్పాట్లు చేయాలి.

పర్యావరణ ప్రమాదాల మీద ప్రజలకు అవగాహన కల్పించాలి.

**ముందస్తు పరీక్షలు, తొలిదశలో గుర్తించటం**

క్యాన్సర్ నివారణ చర్యలు ముప్పును తగ్గిస్తే.. తొలిదశలో గుర్తించటం ప్రాణాలను కాపాడుతుంది. ఎందుకంటే తొలిదశలోనే పట్టుకొని, తగు చికిత్స చేస్తే ఎన్నో క్యాన్సర్లను నయం చేయొచ్చు. ఇందుకు ముందస్తు పరీక్షలు (స్క్రీనింగ్) బాగా ఉపయోగపడతాయి.

వీఐఏ (విజువల్ ఇన్‌స్పెక్షన్ విత్ అసిటిక్ యాసిడ్), పాప్ స్మియర్, హెచ్‌పీవీ పరీక్షలు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను ముందే గుర్తించటానికి తోడ్పడతాయి.

రొమ్ముల స్వీయపరీక్ష, డాక్టర్‌తో పరీక్షించుకోవటం, మామోగ్రామ్ ద్వారా రొమ్ముక్యాన్సర్‌ను పట్టుకోవచ్చు.

తరచూ నోటిని పరీక్షించుకోవటం ద్వారా ముఖ్యంగా పొగాకు అలవాటు గలవారిలో నోటి క్యాన్సర్ ఆనవాళ్లను గుర్తించొచ్చు.

పెద్దపేగు క్యాన్సర్ ముప్పు ఎక్కువగా గలవారికి కొలనోస్కోపీ పరీక్షతో ముందే కనుక్కోవచ్చు.

# లడ్డు వివాదంపై ప్రతి హిందూ భక్తుడు ధైర్యంగా మాట్లాడాలి

- మొదటి పేజి తరువాయి

భక్తుల మనోభావాలను గౌరవించడమే నిజమైన ధర్మరక్షణ అని, ఇది ఏ ఒక్క రాజకీయ పార్టీకో సంబంధించిన అంశం కాదని, కోట్లాది మంది విశ్వాసాలతో ముడిపడిన అత్యంత సున్నితమైన విషయమని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం గుంటూరు జిల్లా తెనాలిలో మీడియాతో మాట్లాడిన ఆయన, ఈ వ్యవహారాన్ని రాజకీయ కక్షసాధింపుగా మార్చేందుకు వైసీపీ చేస్తున్న ప్రయత్నాలను తీవ్రంగా ఖండించారు. తిరుమల లడ్డులో కల్తీ జరిగిందన్న అంశంపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో జరిగిన విచారణలో, సీబీఐ సమర్పించిన నివేదిక వాస్తవాలను వెలుగులోకి తెచ్చిందని మంత్రి గుర్తుచేశారు. "60 లక్షల లీటర్ల నెయ్యిలో ఒక్క చుక్క కూడా అసలైన నెయ్యి లేదని నివేదిక స్పష్టం చేసిన తర్వాత కూడా వైసీపీ నాయకులు ఎదురుదాడి చేయడం దుర్మార్గం. వారికి ఈ అంశంపై మాట్లాడే నైతిక హక్కు లేదు" అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. "అయోధ్యకు పంపిన లడ్డూల కోసం 'ప్రత్యేక నెయ్యి' వాడామని వైసీపీ నేతలు చెప్పడమే, తిరుమలలో వాడే నెయ్యి నాణ్యమైనది కాదని వారికి ముందే తెలుసనడానికి నిదర్శనం" అని మనోహర్ వ్యాఖ్యానించారు. హైదరాబాద్, పలమనేరు నుంచి ప్రత్యేకంగా నెయ్యి తెప్పించి అయోధ్యకు లడ్డూలు పంపామని చెప్పడం ద్వారా, ఐదేళ్లుగా మిగిలిన లడ్డూల తయారీలో ప్రజలను ఎలా మోసం చేశారో వారే అంగీకరించినట్టయిందని ఆయన విమర్శించారు. ఈ వ్యవహారాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పై వ్యక్తిగత దాడులుగా మలచాలని చూస్తున్నారని, సమాజం ఈ కుట్రను గమనించాలని కోరారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆలోచన ఎల్లప్పుడూ హిందూ ధర్మాన్ని కాపాడటమే తప్ప, ఇతర మతాలను కించపరచడం కాదని ఆయన స్పష్టం చేశారు. తప్పు జరిగిందని అంగీకరించి క్షమాపణ చెప్పాల్సింది పోయి, ప్రెస్ మీట్లు పెట్టి ఎదురుదాడి చేయడం వారి పైశాచిక ఆనందానికి నిదర్శనమని అన్నారు. ఈ అంశాన్ని రాజకీయాలకు అతీతంగా పరిగణించి, మఠాధిపతులు, పీఠాధిపతులు, ధార్మిక పెద్దలతో ఒక రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి వాస్తవాలను వెలికి తీయాల్సిన అవసరం ఉందని మంత్రి మనోహర్ అభిప్రాయపడ్డారు.

# దేవరపల్లి ఆశ్రమ బాలుర హాస్టల్ ఘటనపై సీఎం సీరియస్..

- మొదటి పేజి తరువాయి

కనిపించాయని అధికారులు సీఎంకు వివరించారు. వెంటనే వారిని మారేడుమిల్లి, రంపచోడవరంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందించినట్లు తెలిపారు. ప్రస్తుతం విద్యార్థులందరి ఆరోగ్యం నిలకడగా ఉందని వారు పేర్కొన్నారు. ఘటన జరిగిన వెంటనే హాస్టల్‌ను తనిఖీ చేసి అక్కడి పరిస్థితులను అంచనా వేశామని అధికారులు తెలిపారు. హాస్టల్‌లో ఉన్న మిగతా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, లక్షణాలు ఉన్నవారికి చికిత్స అందించారు. ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతో పాటు, ఆహారం, నీటి నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం పంపినట్లు వివరించారు. ఈ ఘటనపై విచారణకు ఒక జాయింట్ ఇన్స్‌పెక్షన్ కమిటీని కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని

సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఘటనపై సమగ్ర నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్‌కు సూచించారు. బాధ్యులపై శాఖాపరమైన చర్యలతో పాటు, అవసరమైతే క్రిమినల్ చర్యలు కూడా తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.

# మన సైన్యం దెబ్బతీసిన ఎయిర్ బేస్ లో పాక్ మరమ్మతులు

భారత సైన్యం నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ లో తమకు ఎలాంటి నష్టం వాటిల్లలేదని, తామే భారత విమానాలు కూల్చేశామని పాకిస్థాన్ ప్రగల్భాలు పలుకుతున్న సంగతి తెలిసిందే. వాస్తవాలను కప్పిపెట్టి ఆ దేశం చేస్తున్న ప్రకటనల్లోని డొల్లతనం మరోసారి బయటపడింది. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (ఐఏఎఫ్) యుద్ధవిమానాలు జరిపిన దాడిల్లో పాక్ లోని పలు ఎయిర్ బేస్ లు దెబ్బతిన్నాయి. ఇదే విషయాన్ని భారత్ ప్రపంచానికి వెల్లడించింది. పాక్ డ్రోన్ దాడులకు జవాబుగా మన వాయుసేన మే 10 న భొలారీ బేస్‌ను టార్గెట్ చేసి దాడులు జరిపింది. ఈ దాడిలో ఉపయోగించిన ఆయుధాల వివరాలను వెల్లడించనప్పటికీ.. ఎయిర్ బేస్ ను పాక్షికంగా దెబ్బతీశామని ప్రకటించింది. పాక్ మాత్రం ఈ వాదనను కొట్టిపారేసింది. అయితే, తాజాగా వెలుగుచూసిన ఉపగ్రహ చిత్రాల్లో భొలారి లోని పాక్ వాయుసేన స్థావరం దెబ్బతిన్న విషయం స్పష్టంగా కనిపిస్తోంది. అంతేకాదు.. అందులోని దెబ్బతిన్న ఓ హ్యాంగర్ కు మరమ్మతులు చేయడం తెలుస్తోంది. ఈ ఏడాది జనవరి 28న వాంటోర్ సంస్థకు చెందిన ఉపగ్రహాలు ఇక్కడ చిత్రాలను తీశాయి. ఆ సమయంలో ఎయిర్ బేస్‌లో దెబ్బతిన్న హ్యాంగర్‌కు పాక్ దళాలు మరమ్మతులు చేస్తున్నట్లు తేలింది.

# మంచు విష్ణుకు నోటీసులు

విద్యార్థి నాయకుల అపహరణ కేసులో ప్రముఖ నటుడు, 'మా' అధ్యక్షుడు మంచు విష్ణుకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. కిడ్నాప్ ఆరోపణలకు సంబంధించి విచారణకు హాజరు కావాలని ఆదివారం చంద్రగిరి పోలీసులు ఆదేశించారు. ఈ కేసులో మంచు విష్ణును ఏ2 (రెండో నిందితుడు)గా చేర్చినట్లు పోలీసులు తెలిపారు. మోహన్ బాబు యూనివర్సిటీలో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపిస్తూ, ఫిర్యాదు చేసేందుకు కలెక్టరేట్‌కు వెళ్తున్న ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులు షేక్ అలీ అక్బర్, వినోద్ కుమార్‌లను గత వారం కొందరు దుండగులు అడ్డుకున్నారు. వారిపై దాడి చేసి, బలవంతంగా వాహనాల్లోకి ఎక్కించి అపహరించినట్టు ఆరోపణలు వచ్చాయి. ఈ ఘటనపై తిరుచానూరు, చంద్రగిరి పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. ఈ కేసులో యూనివర్సిటీ పీఆర్వో సతీశ్‌ను ఏ1గా, మంచు విష్ణును ఏ2గా, ఆయన తండ్రి మోహన్ బాబును ఏ3గా చేర్చారు. సతీశ్‌తో పాటు మరికొందరు బౌన్సర్లను పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేశారు. తాజాగా మంచు విష్ణుకు రెండు నోటీసులు అందాయి. విద్యార్థులపై పెట్టిన ఫిర్యాదుకు ఆధారాలు ఇవ్వాలని ఒక నోటీసులో, కిడ్నాప్ కేసు విచారణకు రావాలని మరో నోటీసులో పోలీసులు పేర్కొన్నారు. మరోవైపు, ఈ కేసును కొట్టివేయాలని కోరుతూ మోహన్ బాబు ఆంధ్రప్రదేశ్

హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండించిన విద్యార్థి సంఘాలు, వామపక్షాలు... విష్ణు, మోహన్ బాబులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. యూనివర్సిటీ గుర్తింపు రద్దు చేసి, అక్రమంగా వసూలు చేసిన రూ.26 కోట్ల ఫీజులను తిరిగి చెల్లించాలని కోరుతున్నాయి. ఈ కేసులో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

# విమర్శలు ఎదురైనప్పుడల్లా లడ్డూ అంశాన్ని వాడుకుంటున్నారు

రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు పదేపదే తిరుపతి లడ్డూ వివాదాన్ని తెరపైకి తెస్తున్నారని వైసీపీ నేత, మాజీ మంత్రి కురసాల కన్నబాబు తీవ్రంగా ఆరోపించారు. ఆదివారం కాకినాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచినా కీలక హామీలను నెరవేర్చలేక, విమర్శలు ఎదురైనప్పుడల్లా లడ్డూ అంశాన్ని వాడుకుంటున్నారని విమర్శించారు. రాజకీయ లబ్ధి కోసం చంద్రబాబు తిరుమల పవిత్రతను దెబ్బతీస్తూ, హిందువుల మనోభావాలను గాయపరుస్తున్నారని కన్నబాబు ఆరోపించారు. లడ్డూలో జంతు కొవ్వు కలిపారన్న ఆరోపణలపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలోని సిట్ బృందం విచారణ జరిపి, ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టం చేసినా అధికార కూటమి తప్పుడు ప్రచారం ఆపడం లేదని మండిపడ్డారు. వివాదానికి కారణమైన నెయ్యి నమూనాలను తమ కూటమి అధికారంలోకి వచ్చాకే సేకరించారని, అసలు బోలే బాబా డెయిరీకి అనుమతులు ఇచ్చిందే చంద్రబాబు గత ప్రభుత్వమని గుర్తుచేశారు. సిట్ నివేదికతో అబద్ధాలు బయటపడటంతో, ఇప్పుడు లడ్డూ తయారీలో 'టాయిలెట్ క్లీనింగ్ కెమికల్స్' వాడారంటూ చంద్రబాబు కొత్త ఆరోపణలు చేస్తున్నారని కన్నబాబు అన్నారు. జగన్‌ను రాజకీయంగా లక్ష్యంగా చేసుకోవడానికే ఈ దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. తమ ప్రభుత్వ హయాంలో దాదాపు 3,000 ఆలయాలను నిర్మించామని, తిరుమల ఏడు కొండలను కాపాడామని తెలిపారు. తప్పుడు ఆరోపణలపై క్షమాపణ చెప్పాలని కోరిన తమ పార్టీ నేతలపై దాడులు చేస్తూ, అక్రమ కేసులు బనాయిస్తున్నారని కన్నబాబు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పోలీసుల సాయంతో 'జంగిల్ రాజ్' నడుస్తోందని ఆయన విమర్శించారు.

# కులం అనేది పుట్టుకతో వచ్చే విషయం, ఎంపిక చేసుకునేది కాదు

జనసేన పార్టీ ఎమ్మెల్సీ నాగబాబు, వైసీపీ నేతలపై, ముఖ్యంగా ఆ పార్టీలోని కాపు నాయకులపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కులాలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూసే వైసీపీ నేతలకు కాలం చెల్లిందని, ఇప్పటికైనా తీరు మార్చుకోకపోతే వచ్చే ఎన్నికల్లో ఇప్పుడున్న 11 సీట్లు కూడా దక్కవని ఆయన హెచ్చరించారు. జనసేన సిద్ధాంతాలను వివరిస్తూనే, వైసీపీ అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరిని ఎండగడుతూ ఆయన పలు సూటి ప్రశ్నలు సంధించారు.

ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ, "మన దేశంలో కులం అనేది ఒక సామాజిక వాస్తవికత. ఎవరు ఏ కులంలో పుడతారో, దాన్ని ఎప్పటికీ మార్చుకోలేం. కుల రహిత సమాజం అనేది ఒక ఉన్నతమైన ఆశయమే అయినా, రాజకీయాల్లో వాస్తవ పరిస్థితులను అంగీకరించాలి. అందుకే పవన్ కల్యాణ్ గారు 'కులాలను కలిపే ఆలోచనా విధానాన్ని' జనసేన మూల సిద్ధాంతాల్లో ఒకటిగా చేర్చారు. సమాజంలో అధిక సంఖ్యలో ఉన్న కులాలు, అల్పసంఖ్యాక కులాలను ప్రోత్సహించి పెద్దన్న పాత్ర పోషించాలి," అని అన్నారు. ఇందుకు ఉదాహరణగా, 40 శాతం కాపు జనాభా ఉన్న అనకాపల్లి స్థానాన్ని బీసీ వర్గానికి చెందిన కొనతాల రామకృష్ణకు కేటాయించామని, అక్కడ కాపులు, గౌరలు కలిసి పనిచేసి ఆ సీటును గెలిపించుకున్నారని గుర్తుచేశారు. అలాగే, విశాఖ సౌత్‌లో బీసీ యాదవ వర్గానికి చెందిన వంశీకృష్ణ యాదవ్‌కు టికెట్ ఇవ్వగా, రాష్ట్రంలోనే అత్యధిక ఓట్ల శాతంతో గెలిచారని, ఇది తమ సిద్ధాంత నిబద్ధతకు నిదర్శనమని నాగబాబు స్పష్టం చేశారు. వైసీపీ నేతలపై విమర్శలు గుప్పిస్తూ, "నిజం మాట్లాడితే తల వెయ్యి ముక్కలయ్యే శాపం వైసీపీ నేతలకు ఉంది. వారు నోరు విప్పితే అబద్ధాలు, బూతులు తప్ప మరేమీ రావు. తాగుబోతులు, తిరుగుబోతులు అంటూ కాపు కులాన్ని కించపరిచే అంబటి రాంబాబు వంటి వారిని, వంగవీటి రంగా గారి ఫొటో పక్కన పెట్టి కాపు కుల ఐకాన్‌గా చూపాలని చూశారు. మీ ఈ ఆలోచనే మిమ్మల్ని ముంచింది" అని దుయ్యబట్టారు. ఈ క్రమంలో వైసీపీ కాపు నేతలను ఉద్దేశించి నాగబాబు పలు ప్రశ్నలు లేవనెత్తారు. "గ్రేటర్ రాయలసీమలోని 6 జిల్లాల్లో 20 శాతం బలిజ, కాపులు ఉన్నా ఒక్క ఎంపీ సీటు, 74 అసెంబ్లీ సీట్లలో పర్చూరు తప్ప ఒక్క సీటూ ఎందుకు ఇవ్వలేదు? దీనిపై అంబటి, పేర్ని నాని వంటి వారు జగన్‌ను ఎప్పుడైనా ప్రశ్నించారా? తరతరాలుగా బలిజలు గెలుస్తున్న రాజంపేట ఎంపీ సీటును మిథున్ రెడ్డికి కట్టబెట్టినప్పుడు మీరెక్కడ ఉన్నారు?" అని నిలదీశారు.

వంగవీటి రంగా గారిపై వైసీపీది కపట ప్రేమ అని, ఆయన కుమారుడు రాధాను పార్టీ నుంచి పంపించి, రంగా గారిని దూషించిన గౌతం రెడ్డికి పదవి కట్టబెట్టారని ఆరోపించారు. 'కాపు నేస్తం' పథకానికి వైఎస్సార్ పేరు పెట్టినప్పుడు, కాపు కులంలో పుట్టిన మహానుభావుల పేర్లు పెట్టాలని మీ నాయకుడిని ఎప్పుడైనా అడిగారా? అని ప్రశ్నించారు. "ఇది జెన్‌జి తరం. మీరు ఇంకా రాజనాల కాలం నాటి కుల రాజకీయాలు చేస్తే, ఈ 11 సీట్లు కూడా మిగలవు. ఆలోచించుకోండి" అని నాగబాబు హితవు పలికారు.

# సిద్ధిపేట జిల్లాలో పెద్దపులి కలకలం... వరుసగా పశువులపై దాడులు!

- మొదటి పేజి తరువాయి

.తాజాగా కొహెడ మండలం ఆరెపల్లి గ్రామంలో పులి సంచరించినట్లు కొంతమంది రైతులు చెప్పడంతో గ్రామస్థులు భయంతో వణికిపోతున్నారు. సమీపంలోని చంద్రానాయక్ తండా వద్ద మాలోత్ రమేష్ అనే రైతుకు చెందిన ఐదు దూడలను పులి చంపేసింది. స్థానికుల సమాచారంతో అటవీ, పోలీస్ శాఖ అధికారులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పులి పాదముద్రలను సేకరించారు. పులి సంచరిస్తున్న ప్రదేశాల్లో కెమెరా ట్రాప్‌లను ఏర్పాటు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు ప్రజలకు కీలక సూచనలు జారీ చేశారు. రైతులు తమ పశువులను పొలాల్లో కాకుండా ఇళ్ల వద్దే సురక్షితంగా కట్టేసుకోవాలని సూచించారు. అలాగే, పొలాలకు ఒంటరిగా వెళ్లవద్దని, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, పిల్లలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

ఈ పులి గతంలో జిల్లాలోని ఘనపూర్, అక్కెనపల్లి, బస్వాపురం గ్రామాల్లోనూ పశువులపై దాడి చేసి చంపేసింది. శనివారం జనగామ జిల్లాలోని కొన్ని గ్రామాల్లో పశువులను చంపిన తర్వాతే ఇది సిద్దిపేట జిల్లాలోకి ప్రవేశించి ఉంటుందని అధికారులు తెలిపారు. పొరుగున ఉన్న మహారాష్ట్ర నుంచి ఈ పులి తెలంగాణలోకి వచ్చినట్లు అనుమానిస్తున్నారు. వారం రోజుల వ్యవధిలోనే తెలుగు రాష్ట్రాల్లో ఇది రెండో ఘటన. ఫిబ్రవరి 6న ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి సమీపంలో సంచరించిన ఓ పులిని అటవీ అధికారులు విజయవంతంగా పట్టుకున్న విషయం తెలిసిందే.

# 1.25 కోట్ల మంది హిందువులు పోరాడాలని నిర్ణయించుకుంటే...!

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భగవత్ బంగ్లాదేశ్‌లోని హిందువుల పరిస్థితిపై కీలక వ్యాఖ్యలు చేశారు. బంగ్లాదేశ్‌లో హిందువులు తమ హక్కుల కోసం పోరాడాలని నిర్ణయించుకుంటే, ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులందరూ వారికి అండగా నిలుస్తారని ఆయన భరోసా ఇచ్చారు. ముంబైలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ముంబైలోని వర్లీలో ఉన్న నెహ్రూ సెంటర్‌లో '100 ఇయర్స్ ఆఫ్ సంఘ్ జర్నీ: న్యూ హొరైజన్స్' పేరిట రెండు రోజుల కార్యక్రమం జరిగింది. రెండో రోజైన ఆదివారం భగవత్ ప్రసంగించారు. "బంగ్లాదేశ్‌లో సుమారు 1.25 కోట్ల మంది హిందువులు ఉన్నారు. వారు అక్కడే ఉండి పోరాడాలని నిర్ణయించుకుంటే, ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులంతా వారికి సహాయం చేస్తారు" అని ఆయన స్పష్టం చేశారు.

ఇటీవలి కాలంలో బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై, ముఖ్యంగా హిందువులపై దాడులు పెరిగాయని భగవత్ ఆందోళన వ్యక్తం చేశారు. గత ఏడాది జరిగిన 'జూలై తిరుగుబాటు', మాజీ ప్రధాని షేక్ హసీనా పదవీచ్యుతి తర్వాత ఈ హింస మరింత పెరిగిందన్నారు. ఈ దాడుల్లో ఎంతోమంది హిందువులు ప్రాణాలు కోల్పోయారని ఆయన గుర్తుచేశారు. ఇదే సందర్భంగా భారత్‌పై కూడా భగవత్ మాట్లాడారు. దేశంలో జనాభా మార్పులను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని, కానీ ప్రస్తుత ప్రభుత్వం సరైన చర్యలు తీసుకుంటోందని అన్నారు. "ఇప్పుడు భారత్‌ను ఎవరూ బలహీనపరచలేరు. దేశాన్ని విడగొట్టాలని చూసేవారే విడిపోతారు" అని ఆయన హెచ్చరించారు. సంఘ్ ఎవరికీ వ్యతిరేకం కాదని, అధికారం కోసం పనిచేయదని, మరెవరినో నడిపించే రిమోట్ కంట్రోల్ అంతకన్నా కాదని పునరుద్ఘాటించారు. సంఘ్ నిధులు స్వయంసేవకుల నుంచే వస్తాయని, ఆర్ఎస్ఎస్ చీఫ్ పదవికి కులంతో సంబంధం లేదని భగవత్ స్పష్టం చేశారు.

## "నామ్ నరేందర్... కామ్ సరెండర్"

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవల అమెరికాతో కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందంపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇది 'గ్రేట్ డీల్' కాదని, భారతదేశానికి ఇదొక 'బ్లాక్ డీల్' అని అభివర్ణించారు. ప్రధాని మోదీ తీరు 'నామ్ నరేందర్.. కామ్ సరెండర్' (పేరు: నరేందర్... వృత్తి: లొంగిపోవడం) అన్నట్లుగా ఉందని ఆమె ఎద్దేవా చేశారు. అగ్రరాజ్యం బ్లాక్ మెయిల్‌కు తలొగ్గి, ప్రధాని మోదీ దేశ ప్రజల ప్రయోజనాలను పూర్తిగా తాకట్టు పెట్టారని, ఆయన అమెరికా చేతిలో కీలుబొమ్మగా మారారని షర్మిల తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ఒప్పందం దేశ భవిష్యత్తుకే అత్యంత ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు.

అమెరికా ఉత్పత్తులపై సున్నా సుంకాలు విధించడం ద్వారా భారత మార్కెట్లను వారికి అప్పగించడం, మన స్వదేశీ పరిశ్రమలకు, రైతాంగానికి మరణశాసనం రాయడమేనని షర్మిల దుయ్యబట్టారు.

"మన దేశ ఎగుమతులపై అమెరికా 18 శాతం సుంకాలు తగ్గిస్తే, వారి దిగుమతులపై మోదీ గారు సుంకాలు సున్నా చేయడం ఏంటి? మొన్నటిదాకా మన ఉత్పత్తులపై అమెరికా వేసిన పన్నులు 5 శాతం లోపే. ఇప్పుడు దాన్ని 50 శాతానికి పెంచి, అందులో 18 శాతం కుదిస్తే మనకు ప్రయోజనం ఎలా కలుగుతుంది? దీనివల్ల భారత్‌కు దక్కే ప్రయోజనం కంటే, సున్నా సుంకాలతో అమెరికాకు 100 శాతం లాభం చేకూరుతుంది" అని షర్మిల విమర్శించారు. ఇది భారత రైతుల మెడకు ఉరిపెట్టి, అమెరికా వ్యవసాయానికి మోదీ ఇచ్చిన గ్రేట్ డీల్ అని ఆమె మండిపడ్డారు. అధ్యక్షుడు ట్రంప్ కోసం ప్రధాని మోదీ "మేక్ ఇన్ ఇండియా" నినాదానికి తిలోదకాలు ఇచ్చారని షర్మిల ఆరోపించారు. "రష్యా నుంచి క్రూడ్ ఆయిల్ తీసుకుంటే మళ్లీ సుంకాలు 50 శాతం పెంచుతామని ట్రంప్ బహిరంగంగా బెదిరిస్తుంటే ఇది బ్లాక్ మెయిల్ కాదా? ఆ భయంతోనే మోదీ సాగిలపడ్డారు," అని ఆమె వ్యాఖ్యానించారు. వాణిజ్య ఒప్పందాలు ఇరు దేశాల మధ్య సమతూకంగా ఉండాలి కానీ, ఒక దేశానికి నష్టం, మరో దేశానికి లాభం చేసేవాటిని ఒప్పందాలు అనరని అన్నారు. 75 ఏళ్ల భారత వాణిజ్య ఒప్పందాల చరిత్రను మోదీ తుంగలో తొక్కారని, 50 కోట్ల వ్యవసాయ ఆధారిత కుటుంబాల కన్నా అమెరికా ప్రయోజనాలే ఆయనకు ముఖ్యమయ్యాయని విమర్శించారు. ఏటా 100 బిలియన్ డాలర్ల దేశ సంపదను అమెరికాకు అప్పనంగా కట్టబెట్టే కుట్రలో ఈ ఒప్పందం భాగమని ఆరోపించారు. భారత ప్రధాని విదేశం ఎదుట లొంగిపోవడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు. ప్రధాని మోదీ వెంటనే ఈ 'సరెండర్ అగ్రిమెంట్' పూర్తి వివరాలను బయటపెట్టాలని, కేవలం రెండు మూడు వస్తువుల గురించి కాకుండా అమెరికా నుంచి దిగుమతి కాబోయే అన్ని ఉత్పత్తులు, వాటిపై విధించే పన్నుల వివరాలను జాతికి తెలియజేయాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు.

# చెన్నైలో వైఎస్ జగన్ సందడి..

- మొదటి పేజి తరువాయి

మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి.

**రాజకీయ సమీకరణాలపై ఆసక్తికర చర్చ..**

కొత్తగా రాజకీయ పార్టీ స్థాపించి తమిళనాట సంచలనం సృష్టిస్తున్న టీవీకే అధినేత విజయ్, వైఎస్ జగన్ పక్కపక్కనే కూర్చుని మాట్లాడుకోవడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తించింది. ఇద్దరు అగ్ర నేతలు రాజకీయ పరిణామాల గురించి చర్చించుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. అభిమానులు వీరిద్దరినీ చూసి "జన నాయకుడితో జన నాయగన్" (ప్రజల నాయకుడితో ప్రజల హీరో) అంటూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతున్నారు.

**హాజరైన ప్రముఖులు..**

కేవలం విజయ్ మాత్రమే కాకుండా, ఈ వివాహ వేడుకలో మరికొందరు ప్రముఖులు కూడా మెరిశారు. తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ కూడా ఈ వివాహానికి విచ్చేసి, వైఎస్ జగన్‌తో కొద్దిసేపు ముచ్చటించారు. కోలీవుడ్ హీరోలు సూర్య, కార్తీ కూడా ఈ వేడుకలో పాల్గొని జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. జగన్‌తో వారు చిరునవ్వుతో మాట్లాడుతున్న వీడియోలు నెట్టింట హల్చల్ చేస్తున్నాయి. చెన్నై పర్యటనలో ఉన్న జగన్ మోహన్ రెడ్డిని చూసేందుకు వైసీపీ కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చారు. ఇంజంబాక్కంలోని నివాసం వద్ద ఆయనకు ఘనస్వాగతం పలికారు. పెళ్లి వేడుకలో సినీ, రాజకీయ రంగాల ప్రముఖులు ఒకే చోట కనిపించడంతో ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా సాగింది.

# పొలాల్లో కూలిపోయిన విమానం... ముందే దూకేసిన కెప్టెన్, ట్రైనీ పైలట్!

- మొదటి పేజి తరువాయి

ల్యాండ్ అయింది. ఈ ప్రమాదంలో కెప్టెన్, ట్రైనీ పైలట్ గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే, రెడ్ బర్డ్ ఏవియేషన్‌కు చెందిన తేలికపాటి శిక్షణా విమానం కలబురగి నుంచి బెలగావికి బయలుదేరింది. మార్గమధ్యలో విజయపుర జిల్లా పరిధిలోని మంగళూరు సమీపంలోకి రాగానే ఇంజిన్‌లో సమస్య తలెత్తింది. దీంతో పైలట్లు విమానాన్ని పొలాల్లో అత్యవసరంగా దించే ప్రయత్నం చేయగా, అది అదుపుతప్పి కూలిపోయింది. ప్రమాద తీవ్రతకు విమానం ముందు భాగం నుజ్జునుజ్జయింది. ప్రమాద సమయంలో విమానంలో కెప్టెన్, ట్రైనీ పైలట్ ఇద్దరు మాత్రమే ఉన్నారు. సమాచారం అందుకున్న బాబలేశ్వర్ పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకున్నారు. స్థానికుల సహకారంతో గాయపడిన ఇద్దరినీ అంబులెన్స్‌లో సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిని కెప్టెన్ కునాల్ మల్హోత్రా, ట్రైనీ పైలట్ గౌతమ్ శంకర్‌గా కొన్ని నివేదికలు చెబుతున్నప్పటికీ, ఈ వివరాలను అధికారులు ఇంకా అధికారికంగా ధృవీకరించాల్సి ఉంది. ప్రాథమికంగా ఇంజిన్ వైఫల్యమే ప్రమాదానికి కారణమని భావిస్తున్నారు. కాగా, విమానం కూలిపోవడానికి ముందే కెప్టెన్, ట్రైనీ పైలట్ దూకేసినట్టు తెలుస్తోంది.

# నేడి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు జిల్లా

## ప్రజలు గమనించాలి..జిల్లా కలెక్టర్ డా. ఎన్ ప్రభాకర రెడ్డి




**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, పార్వతీపురం. ఫిబ్రవరి 08:** నేడు అనగా పిబ్రవరి 09ది సోమవారం జరగాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా.ఎన్ ప్రభాకర రెడ్డి ఆదివారం తెలిపారు. దీంతో సోమవారం జరగాల్సిన పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం రద్దు చేసిన విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని, ఎవరు అర్జీలు ఇచ్చేందుకు కలెక్టరేట్ కు రాకూడదని తెలిపారు. సిఎం టెలీ కాన్ఫరెన్స్ నేపథ్యంలో జిల్లా, డివిజన్, మండల స్థాయిలో పిజిఆర్ఎస్ రద్దు చేయడం జరిగిందన్నారు. సోమవారం ఉదయం 10:30 గంటల నుంచి రోజంతా విజయవాడలో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో మంత్రులు, సెక్రెటరీల కాన్ఫరెన్స్ జరుగుతుందని, ఈ కాన్ఫరెన్స్ లో జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, హెచ్ఓడిలు అందరూ కలెక్టరేట్లో హాజరవుతారని, డివిజన్ స్థాయిలో ఆర్డీవోల ఆధ్వర్యంలో డివిల్డిఓ, డివిల్పిఓ, ఇతర డివిజన్ స్థాయి అధికారులు ఆర్డీవో కార్యాలయం నుంచి హాజరు కావాలన్నారు. అదేవిధంగా మండలస్థాయి, మున్సిపాలిటీలలో సంబంధిత తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, అందరు మండల స్థాయి అధికారులు ఎంపీడీవో, తహసిల్దార్ కార్యాలయాల్లో ఏదో ఒకచోట అందరూ హాజరు కావాలని తెలిపారు. స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డులలో కూడా సంబంధిత సచివాలయ సిబ్బంది ఫిజికల్ గా సంబంధిత సచివాలయంలోనే ఈ కాన్ఫరెన్స్ లో పాల్గొనాలన్నారు. అందరు అధికారులు కూడా ఖచ్చితంగా వర్చువల్ విధానంలో ఈ కాన్ఫరెన్స్ లో హాజరు కావాలని పేర్కొన్నారు.

# పెన్ పవర్

## ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

## నేడు ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక. .. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, శ్రీకాకుళం. జనవరి 08 :** నేడు (సోమవారం )ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక జిల్లా పరిషత్ లో నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో ఆదివారం వెల్లడించారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నేరుగా పై కార్యక్రమములో లేదా ఆన్లైన్ లో వీవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీ దారుల అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం గూర్చి తెలుసుకోవాలంటే 1100 (డబల్ వన్ డబల్ జీరో)కి నేరుగా కాల్ చేయవచ్చని వివరించారు. అర్జీదారులు గమనించి నేడు నిర్వహించే ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఘనంగా ముగిసిన 'మై భారత్'

# జిల్లా స్థాయి క్రీడా పోటీలు

**చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి - సి.ఐ. బి.వెంకటరావు**



**స్టాఫ్ రిపోర్డర్ పెన్ పవర్,పార్వతీపురం. ఫిబ్రవరి 08:** విద్యార్థులు కేవలం పుస్తక విజ్ఞానానికే పరిమితం కాకుండా, క్రీడల్లో కూడా రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పార్వతీపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. వెంకటరావు పిలుపునిచ్చారు. పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో, 'మై భారత్' జిల్లా యువజన అధికారి ప్రేమ్ భరత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీలు ఆదివారం ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సి.ఐ. వెంకటరావు విజేతలకు ట్రోఫీలు, మెడల్స్, సర్టిఫికెట్లు, వాలీబాల్ కిట్లను అందజేశారు. క్రీడల వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం లభిస్తుందని, విద్యార్థులు నైతిక విలువలతో కూడిన విద్యను అభ్యసిస్తూ క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని జిల్లాకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సిఐ ఆకాంక్షించారు. ఈ క్రీడా వేడుకల్లో భాగంగా వాలీబాల్, ఖో-ఖో, షార్ట్ పుట్, బ్యాడ్మింటన్, 100, 200 మీటర్ల పరుగు పందాలను నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి యువత పెద్ద ఎత్తున తరలివచ్చి తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మై భారత్ వాలంటీర్లు, కోచ్లు పాండ్రంకి సంతోష్ కుమార్, కూర్మమ్మ, ప్రసాద్ మాస్టారు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## పాండ్రంకి వెంకట రమణ పై అనేక ఆరోపణలు..జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్




**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విజయనగరం.పిబ్రవరి 08 :** విజయనగరం పట్టణంకు చెందిన పాండ్రంకి వెంకట రమణపై అనేక ఆరోపణలు చేస్తూ భోగాపురం మండలంలో ముంజేరుతో పాటు పలు గ్రామాలకు చెందిన భాదితులు ఫిర్యాదు చేసి చర్యలు చేపట్టాలని జిల్లా పోలీసులను ఆశ్రయించారు. పాండ్రంకి వెంకట రమణ ముంజేరు గ్రామ డ్రైనేజీ కాలువ సమస్యపై గ్రామంలో అందరిని రెచ్చగొట్టి భోగాపురం మండల కేంద్రం వద్ద రిలే నిరాహార దీక్షలు చేయిస్తున్నాడని, ఈ విషయమై వివిధ శాఖల అధికారులను, రాజకీయ నాయకులను, పలు కంపనీలను బెదిరిస్తూ డబ్బులు వసూలు చేస్తూ, ముంజేరు గ్రామ ప్రజలను చందాలు ఇవ్వమని, లేకపోతే అట్రాసిటి కేసులు పెడతామని బెదిరిస్తున్నాడని పలువురు పోలీసులకు తెలపడంతో పాటు, విజయనగరం రైల్వే స్టేషన్ సమీపంలో ప్రభుత్వ భూమిని ఆక్రమించి, అక్కడ లాడ్జి నిర్మాణం చేసి, అందులో దందాలు నడుపుతున్నాడని, "అంబేద్కర్ రైట్స్" పేరిట ఒక అనధికార సంస్థను ఏర్పాటు చేసుకొని, దానికి తానే అధ్యక్షుడినని చెప్పుకొంటూ సెటిల్మెంట్లు, దందాలు చేస్తూ పోలీసులను కూడా బెదిరిస్తుంటాడని, అదే విధంగా తన అనుచరులతో కలిసి భోగాపురం మండలంలో హేచరీలు, కంపెనీలు వద్దకు వెళ్లి లక్షలలో డబ్బులు వసూలు చేస్తున్నాడని పిర్యాదు చేసారు. ఈ క్రమంలో ముంజేరు గ్రామానికి చెందిన కొంతమంది వద్ద చందాలు ఇవ్వమని, దళితుల నుండి ఏ సమస్య వచ్చినా తానూ చూసుకుంటానని, ఒక వేళ చందాలు ఇవ్వకపోతే వారిపై అట్రాసిటి కేసులు పెడతామని బెదిరిస్తున్నాడని బాధితులు పిర్యాదు చేసారు. దీంతో ఈ విషయంపై డిఎస్పీ స్థాయి అధికారితో దర్యాప్తు చేయుటకు ఆదేశాలు జారి చేసామని, దర్యాప్తు చేపట్టి త్వరలోనే నివేదిక సమర్పించాలని ఆదేశాలు జారీ చేసినట్లు ఎస్పీ వెల్లడించారు. నివేదికను పరిశీలించి చట్ట పరమైన చర్యలు చేపట్టి బాధితులకు న్యాయం చేస్తామన్నారు

## జాకిర్ హుస్సేన్ జయంతి వేడుకలు



**గాజువాక : పెన్ పవర్, ఫిబ్రవరి 08 :**పారిశ్రామిక ప్రాంతం పాత గాజువాక తెలుగు దేశం పార్టీ ఆఫీసులో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ,గాజువాక నియోజవర్గం శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు ఆదేశాలతో, గాజువాక నియోజవర్గం సమన్వయకర్త రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భారతదేశం స్వతంత్ర పోరాటంలో కీలక భూమిక పోషించినటువంటి దేశ సమరయోధుడు, గవర్నర్, దేశ ఉపరాష్ట్రపతి, భారతదేశ ముద్దుబిడ్డగా భారతరత్నం ఖ్యాతి సంపాదించిన ,దేశం రాష్ట్రపతిగా పదవి కాలంలోనే తుది శ్వాస విడిచిన భారతదేశ ముద్దుబిడ్డ , జాకీర్ హుస్సేన్ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు .ఈ కార్యక్రమం గాజువాక నియోజకవర్గం మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో జరిగింది నియోజవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ రహీమాన్, నియోజవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు తమ్మిరే శివప్రసాద్,66 వార్డు అధ్యక్షుడు గోమాడవాసు, నియోజవర్గం బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి,డి,వి,సత్యారావు, మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు, ఆరిఫ్ , 66 వార్డు మైనార్టీ సెల్ అధ్యక్షుడు , భాషా, మైనార్టీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ, ఖాదర్,మదీనా,ముక్తార్, సిలార్, మహమ్మద్ రఫీ, సిలార్ సాహెబ్, కమిటీ ముఖ్య నాయకులు పార్టీ సీనియర్ నాయకులు పాల్గొని ,జాకీర్ హుస్సేన్ కి నివాళులర్పించారు.

# భీమిలిలో వైఎస్ఆర్సీపీ విస్తృత స్థాయి సమావేశం




- ఘన విజయం 2029 లక్ష్యంగా
- పార్టీ బలోపేతానికి 'చిన్న శ్రీను', సిరిమ్మ పిలుపు

**బిమిలి, పెన్ పవర్, ఫిబ్రవరి 08 :**భీమిలి నియోజకవర్గం చిట్టివలస గ్రామంలోని శ్రీ లక్ష్మీ శ్రీనివాస కళ్యాణ మండపంలో జీవీఎంసీ 1, 2, 3, 4 వార్డుల వైఎస్ఆర్సీపీ విస్తృత స్థాయి సమావేశం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జగ్గుబిల్లి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావే శానికి ముఖ్య అతిథిగా విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్, జిల్లా పార్టీ అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాస రావు చిన్న శ్రీను హాజరయ్యారు.ఈ సమావే శంలో విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షులు కేకే రాజు, ఎమ్మెల్సీ కుంబా రవిబాబు, మాజీ ఎమ్మెల్యే తైనాల విజయకుమార్, 'చిన్న శ్రీను సోల్జర్స్' అధ్యక్షురాలు సిరిమ్మ, జోనల్ యువజన విభాగ అధ్యక్షులు అంబటి శైలేష్ తదితర ముఖ్య నాయకులు పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా చిన్న శ్రీను మాట్లా డుతూ, వార్డు కమిటీలను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బ లోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజలకు ఇచ్చిన హామీల ను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకు డైవర్షన్ రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు. తిరుమల లడ్డూ ప్రసాదంపై లేనిపోని ఆరోపణ లు చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీశారని, కోర్టు ఆదేశించిన విచారణలో నిజాలు వెలుగు లోకి వచ్చాయని పేర్కొన్నారు.

**2029 లక్ష్యంగా కదలాలి సిరిమ్మ పిలుపు**

ఈ సమావేశంలో పాల్గొన్న 'చిన్న శ్రీను సోల్జర్స్' అధ్యక్షురాలు సిరిమ్మ



కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యకర్తల సమిష్టి కృషితో 2029లో వైఎస్ఆర్సీపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు.



అలాగే మజ్జి శ్రీనివాసరావు చిన్న శ్రీనును భారీ మెజార్టీతో గెలిపించి మంత్రిగా చూడటమే తదుపరి లక్ష్యమని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలను కోరారు. చిన్న శ్రీను కుమార్తెగా మీ ఇంటి బిడ్డగా మీ కష్టసుఖాల్లో తోడుగా ఉంటానని, నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవ చేస్తాన ని సిరిమ్మ హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో నాలుగు వార్డుల అధ్యక్షులు జగ్గుబిల్లి ప్రసాద్, చెల్లా భాస్కర్ రెడ్డి, అల్లిబిల్లి నరసింగరావు, రాంబాబు, కార్పొరేటర్లు అక్రమా న్ని రామ్ నాయుడు, రమణారెడ్డి, వెంకటరెడ్డి, హరికిరణ్, మధు, ఎల్లాజీ, ఈశ్వర్ రెడ్డి, వంశీ, షణ్ముఖరావు, వెంకటేష్, సత్యనారాయణ, మంగరాజు, ప్రభాకర్ నాయుడు తదితర ముఖ్య నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

## పిజిఆర్ఎస్ అర్జీల వివరాలు మీ కోసం వెబ్ సైట్ లో నమోదు చేసుకోవచ్చు ..జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, పార్వతీపురం. ఫిబ్రవరి 08:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) లో అర్జీల వివరాలు మీ కోసం వెబ్ సైట్ లో నమోదు చేయవచ్చని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి తెలిపారు. సమర్పించిన అర్జీల స్థాయిని 1100 టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అన్ని కార్యాలయాల్లో ప్రజల సమస్యలు సోమవారం స్వీకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రతి రోజూ ప్రజల నుంచి వినతులు స్వీకరించుటకు సెల్లార్ లో ప్రత్యేకంగా సెల్ ను ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. అర్జీదారులు వీవవనశీయిఎ.ఖజూ.స్త్రశీజ.అఅ(మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో అర్జీలు నమోదు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. అర్జీల నమోదు, నమోదైన అర్జీల స్థితి, దానికి సంబంధించి సమాచారం తెలుసుకొనుటకు 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని తెలిపారు.

## గిరిజన విద్యార్థుల మరణాలు ఆపాలి

- మరణించిన విద్యార్థుల కుటుంబాలను అన్ని విధాల ఆదుకోవాలి
- అన్ని ఆశ్రమ పాఠశాలలో ఏఎన్ఎంలు వెంటనే నియమించాలిసిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కొల్లి సాంబమూర్తి డిమాండ్




**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, పార్వతీపురం. పిబ్రవరి 08 :** పార్వతీపురం ఐటీడీఏ పరిధిలో ఉన్న అన్ని ఆశ్రమం పాఠశాలలో విద్యార్థుల మరణాలు ఆపాలి, వెంటనే ఏఎన్ఎంలను నియమించాలని, మరణించిన విద్యార్థుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలఅని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కొమరాడ జూనియర్ కాలేజ్ సెంటర్లో నిరసన కార్యక్రమం ఆదివారం చేపట్టారు. గడిచిన నాలుగు సంవత్సరాలు కాలంగా అన్ని ఆశ్రమం పాఠశాలలో సుమారు 16 మంది విద్యార్థులు పలు రకాల కారణాలవల్ల మరణించారని, దీనికి పూర్తిగా గత ప్రభుత్వం మరియు ప్రస్తుత కూటమి ప్రభుత్వం బాధ్యత వహించాలని సిపిఎం నేత సాంబమూర్తి డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో ఆశ్రమం పాఠశాలలో పనిచేసిన విద్య వాలంటీర్లు తొలగించారు తరువాత వచ్చిన కూటమి ప్రభుత్వం విద్యా వాలంటీర్లను నియమించలేదు సరికదా ఆశ్రమ పాఠశాలలో ఏఎన్ఎంలను నియమిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి తరువాత గాలికొదిలేసారని మండిపడ్డారు. గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు సంధ్యారాణి స్వంత జిల్లాలోని ఆశ్రమం పాఠశాలలో ఏఎన్ఎంలు లేక విద్యార్థులు అనారోగ్యంతో మృతి చెందుతుంటే మంత్రి ఏం చేస్తున్నారో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశ్రమం పాఠశాలలో వరసగా విద్యార్థులు మరణాలతో పిల్లల తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారని, ఆశ్రమ పాఠశాలలో ఒకోక్కదాంట్లో 400 నుండి 600 మంది ఉన్నప్పటికీ అక్కడ వైద్య నిపుణులు లేక ప్రధానోపాధ్యాయులే డాక్టర్ గా వ్యవహరిస్తూ విద్యార్థులను ఆసుపత్రికి తీసుకెళ్లే పరిస్థితి ఉందన్నారు. ఆశ్రమ పాఠశాలలపై జిల్లా స్థాయి అధికారులు పర్యవేక్షణ లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తుందని, మెను చార్జీలు కూడా ప్రతినెల సక్రమంగా చెల్లించని పరిస్థితి నెలకొందని, అలాగే మెనూ చార్జీలు తగ్గించడం వల్ల నిధులు కొరత భారీగా ఉందని ఇటువంటి సందర్భంలో గిరిజన విద్యార్థులకు పౌష్టికాహారం అందని పరిస్థితి ఎర్పడిందని ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు, పాలకులు గిరిజన ఆశ్రమ పాఠశాలలపై దృష్టి సారించి పౌష్టికాహారం అందేలా చెయ్యడంతో పాటు సకాలంలో వైద్యం అందేలా చెయ్యాలని లేకుంటే రానున్న రోజుల్లో బారీ ఎత్తున నిరసనలు చేపడతామని హెచ్చరించారు.

## కృషి విజ్ఞాన కేంద్రంలో మెఘ కిసాన్ మేళా.



**గుమ్మలక్ష్మీపురం కురుపాం, ఫిబ్రవరి 08 పెన్ పవర్.** కురుపాంమండలం రస్తా కుంటుబాయి కృషి విజ్ఞాన కేంద్రంలో మెఘా 'కిసాన్ మేళా కురుపాం మండలం రస్తా కుంటుభాయి కృషి విజ్ఞాన కేంద్రంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శనివారం మెగా'కిసాన్ మేళా'జరిగింది.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పలు మేలు రకాలవిత్తనాలు,ఎరువులు,వంగడాలు,కోలు,మేకలు,పశువులు మరియు అటవీ ఉత్పత్తులను ప్రదర్శిస్తూ స్టాల్స్ ను ఏర్పాటు చేశారు.వివిధ ప్రాంతాల నుండి వచ్చిన రైతులు,విద్యార్థులు వీటన్నింటినీ సందర్శించి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే జగదీశ్వరి కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.కెవికే లో నిర్వహించిన'కిసాన్ మేళాలను'ఏర్పాటు చేసి గిరిజన రైతులకు సుస్థిర సేంద్రియ వ్యవసాయంపై అవగాహనపైసూచనలు ఇస్తూ వారికి సబ్సిడీపై విత్తనాలను పనిముట్లను యంత్రాలను అందజేయడం అలాగే వాటిపై అవగాహన కలిగించడం వారి ఆర్థిక ఎదుగుదలకు ఎంతగానో దోహదపడతాయన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కంట్రీ కళావతి,అన్ని శాఖల వ్యవసాయ సిబ్బంది,పాఠశాల విద్యార్థి విద్యార్థులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# స్కూల్ ముస్తాబుతో పాఠశాల రూపురేఖలు మారాలి




- సమూల మార్పులతోనే 'స్కూల్ ముస్తాబు' లక్ష్యం నెరవేరుతుంది
- ప్రతి ఎంఈఓ ఒక విద్యార్థుని ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత పట్ల బాధ్యత తీసుకోవాలి
- వినూత్న రీతిలో 'స్కూల్ ముస్తాబు'కు శ్రీకారం
- గేటు నుండి తరగతి గదుల వరకు మార్గాన్ని ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలి
- జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి ఉద్ఘాటన

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, పార్వతీపురం. ఫిబ్రవరి 8 :** స్కూల్ ముస్తాబు తో పాఠశాల రూపురేఖలు మారాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి ఉద్ఘాటించారు. పాఠశాల మౌలికవసతుల్లో ల, విద్యార్థుల వికాసంలో సమూల మార్పులు వచ్చినప్పుడే లి'స్కూల్ ముస్తాబు' లక్ష్యం నెరవేరుతుందని కలెక్టర్ ఆకాంక్షించారు. అలాగే పాఠశాల పరిశుభ్రతకు పెద్దపీట వేయాలని, మరుగుదొడ్ల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించి, విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలని కలెక్టర్ ఎంఈఓలను ఆదేశించారు. ముఖ్యంగా విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి ఎంఈఓ ఒక విద్యార్థుని కేటాయించుకొని, ఆ పిల్లాడి ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత పట్ల ప్రత్యేక బాధ్యతను తీసుకోవాలని ఒక వినూత్న ప్రక్రియకు కలెక్టర్ శ్రీకారం చుట్టారు. ఆయా విద్యార్థుల్లోని రక్తహీనత, దృష్టి లోపాలు లేదా ఇతర అనారోగ్య సమస్యలను ముందే గుర్తించి, వాటి నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థుల వ్యక్తిగత ముస్తాబుకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలని, విద్యార్థులు శుభ్రంగా, క్రమశిక్షణతో పాఠశాలకు వచ్చేలా ప్రోత్సహించాలని కలెక్టర్ వివరించారు.

శనివారం సాయంత్రం స్థానిక చాకలి బెలగాంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. అనంతరం అధికారులతో ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలు కేవలం భవనాలుగా మాత్రమే కాకుండా, విద్యార్థుల వికాసానికి వేదికలుగా మారాలని అన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల మార్పు, విద్యార్థుల ఆరోగ్యంపై అధికారులకు కీలక మార్గనిర్దేశకాలు జారీ చేశారు. పాఠశాల ప్రవేశ ద్వారం వద్ద విద్యార్థులు అడుగుపెట్టినప్పటి నుండి టాయిలెట్ వరకు ప్రతి అడుగులోనూ మార్పు కనిపించాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా 'స్కూల్ అవుట్‌లైన్స్'పై ప్రత్యేక సూచనలు చేశారు. పాఠశాల ప్రవేశ ద్వారం ఆకర్షణీయంగా ఉండాలని, గేటు నుండి తరగతి గదుల వరకు మార్గాన్ని ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని సూచించారు. గోడలపై కేవలం రంగులు మాత్రమే కాకుండా, విద్యార్థుల విజ్ఞానాన్ని పెంపొందించేలా, మెదడుకు పదును పెట్టే చిత్రాలు మరియు పెయింటింగ్స్ వేయించాలని పేర్కొన్నారు.

ఈ పర్యటనలో జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్.భాస్కర రావు, జిల్లా విద్యాశాఖాధికారి పి.బ్రహ్మాజీరావు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారి ఎం.శ్యామల, జిల్లా బీసీ సంక్షేమ శాఖాధికారి ఇ.అప్పన్న, జిల్లా గిరిజన సంక్షేమ శాఖాధికారి ఏ. విజయ శాంతి, జిల్లా ప్రోగ్రాం మేనేజర్ డా. ఎం.వినోద్ కుమార్, మండల విద్యాశాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయులు పాత్రికేయ వృత్తికే వన్నె తేవాలి ..

ప్రభుత్వ విప్, శాసన సభ్యులు బెందాళం అశోక్

పాత్రికేయ వృత్తిలో పాత్రికేయుడు ఎప్పుడూవిద్యార్థే ...సిఆర్ మీడియా అధ్యక్షులు ఆలపాటి సురేష్ కుమార్




**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, సోంపేట. ఫిబ్రవరి,8:** పాత్రికేయులు పాత్రికేయ వృత్తికే వన్నె తేవాలని ప్రభుత్వ విప్, శాసన సభ్యులు బెందాళం అశోక్ ఉద్బోధించారు. సి.ఆర్. మీడియా అకాడమీ ఆధ్వర్యంలో సోంపేటలోని విబిఆర్ ఫంక్షన్ హాల్ లో ఫిబ్రవరి 8, 9 తేదీల్లో జరుగనున్న జిల్లా గ్రామీణ విలేఖరుల పునశ్చరణ తరగతులను ఆదివారం సిఆర్ మీడియా అధ్యక్షులు ఆలపాటి సురేష్ కుమార్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఇచ్ఛాపురం నియోజకవర్గం శాసన సభ్యులు బెందాళం అశోక్ మాట్లాడుతూ పాత్రికేయుల బాధ్యతలను గుర్తుచేశారు. స్వాతంత్ర్య పోరాటంలో ప్రజల భావాలను సమాజానికి తెలియజేసేవన్నారు. పత్రికా సమాచారంతో స్వాతంత్ర్యద్యోమం మరింత బలోపేతమయిందన్నారు. వ్యవస్థలో ఉన్న లోపాలను చూపాలన్నారు. వ్యక్తిగత దూషణలకు పోరాదన్నారు. పాత్రికేయ వృత్తికి న్యాయం చేయాలని చెప్పారు. పత్రికలు తరచు చదువుతూ ఉంటే మరింత మేధాశక్తి పెరుగుతోందని, వార్తలు ఎలా వ్రాయాలో తెలుస్తోందన్నారు. పాత్రికేయులు బాధ్యత గుర్తెరిగి పాత్రికేయ వృత్తికే వన్నె తేవాలన్నారు. సిఆర్ మీడియా అధ్యక్షులు ఆలపాటి సురేష్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ పాత్రికేయులకు పునశ్చరణ తరగతుల నిర్వహించడమే ప్రెస్ అకాడమీ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. తెలుగు రాష్ట్రాలలో ఉన్న మీడియా విస్తృతి ఎక్కడా లేదన్నారు. జర్నలిజంపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని ఉద్బోధించారు. పాత్రికేయ రంగంలో ఎంత అనుభవం ఉన్నా, విద్యార్థిగానే ఉండాలన్నారు. తాను ఇప్పటికీ నేర్చుకుంటూనే ఉన్నట్లు వివరించారు. నేర్చుకోవడమనేది జీవితంలో ఒక భాగంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతీ రోజు దినపత్రికలు చదువుతూ ఉండాలని చెప్పారు. పుస్తకాలు చదవాలన్నారు. భావ ప్రకటన స్వేచ్ఛ లోనే పత్రికా స్వేచ్ఛ ఉందన్నారు. ఎవరి హక్కులకు భంగం కలిగించ కూడదన్నారు. ప్రజలకు ఉపయోగపడే వార్తలను తెలియజేయాలని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం, ప్రజల స్వేచ్ఛలను ప్రజలకు తెలియజేయాలని చెప్పారు. టెక్నాలజీ రంగంలో నూతన ఆవిష్కరణలు వస్తుంటాయి, పోతుంటాయని చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిన్స్ ఎంత గొప్పదైనా మనకు లోబడి ఉంటుందన్నారు.

## స్పీకర్ చొరవతో నర్సీపట్నంలో రోడ్ల అభివృద్ధి




**-జనసేనాని సూర్యచంద్ర**

**నర్సీపట్నం, పెన్ పవర్ (ఫిబ్రవరి 08) :**ఏపి స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు చొరవతో నర్సీపట్నం నియోజకవర్గ రోడ్ల అభివృద్ధికి రూ.22 కోట్లు మంజూరు చేయడంపై రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖా మంత్రి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పోరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీరసూర్యచంద్ర తెలిపారు. ఆదివారం నర్సీపట్నం నియోజకవర్గ కార్యాలయంలో ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు చొరవతో జీఓ 64 ద్వారా 29 రహదారుల కోసం ఉపముఖ్యమంత్రి ఈ నిధులను మంజూరు చేశారన్నారు. మాకవరపాలెం మండలంకు సంబంధించి 6 రోడ్లకు రూ.రూ.4.21 కోట్లు, గొలుగొండ మండలంకు సంబంధించి 12 రోడ్లకు రూ.6.30 కోట్లు, నర్సీపట్నం మండలంకు సంబంధించి 4 రోడ్లకు రూ.3.37 కోట్లు, నాతవరం మండలంకు సంబంధించి 7 రోడ్లకు రూ.8.12 కోట్లు కేటాయించారని ఆయన వివరించారు. మొత్తంగా నియోజకవర్గ పరిధిలో 29 రహదారులు ఈ నిధులతో కొత్త రూపు సంతరించుకోనున్నాయని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్పీకర్ అయ్యన్నపాత్రుడు సారధ్యంలో నర్సీపట్నం నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. నర్సీపట్నం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడుకు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు నియోజకవర్గ జనసేన తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా జనసేన కార్యదర్శులు పంచాడ హరినాధ్, అల్లాడ సురేష్, గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సలాదుల ప్రసాద్ బాబు, పిఎసిఎస్ డైరెక్టర్, సీనియర్ నాయకులు రేగుబల్ల శివ, ఎస్సీ సెల్ అధ్యక్షులు బోయిన చిరంజీవి, నాతవరం మండల ఎస్సీ సెల్ బొడ్డు సూరిశేఖర్, మాకవరపాలెం ఉపాధ్యక్షులు నమ్మి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై గొయ్యి..



**వాహనదారులకు ముప్పు!**

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఫిబ్రవరి 8:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో జీకేవీధిసీలేరు ప్రధాన రహదారిపై రోడ్డుకు అడ్డంగా తవ్వకాలు చేయడంతో ఈ మార్గంలో రాకపోకలు సాగించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారి తవ్వాలంటే రహదారులుభవనాల శాఖ నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాల్సి ఉండగా, కొందరు వ్యక్తులు గత నెల రోజుల క్రితం పైపు వేసేందుకు రోడ్డును తవ్వి వదిలేశారు.తవ్విన గొయ్యిని పూర్తిగా మూసివేయకపోవడంతో వాహనాలు అందులో దిగబడి నష్టపోవడమే కాకుండా మరమ్మతులకు గురవుతున్నాయి. వేగంగా వచ్చే వాహనాలు అదుపు తప్పి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే రోడ్డు పక్కన కూరగాయలు విక్రయించే వారిపైకి వాహనాలు దూసుకుపోయే ప్రమాదం ఉండటంతో వ్యాపారులు భయాందోళనకు గురవుతున్నారు.ఈ విషయంపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తవ్విన గొయ్యిని మూసివేయాలని బీజేపీ జిల్లా నాయకులు రీమల పాల్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

## మండుటెండను సైతం లెక్కచేయకుండా 48వ వార్డులో గంకల కవిత అప్పారావు పర్యటన

**విశాఖ పెన్ పవర్ ఫిబ్రవరి 8:**నగరంలో రోజురోజుకీ పెరుగుతున్న మండుటెండలను సైతం లెక్కచేయకుండా 48వ వార్డు కార్పొరేటర్, జివిఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్, భారతీయ జనతా పార్టీ జివిఎంసీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు యాదవ్ శనివారం వార్డు పర్యటన నిర్వహించారు. ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటంతో నేరుగా పర్యవేక్షణ చేస్తూ ఉదయం నుంచి సాయంత్రం వరకు విరామం లేకుండా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదుల మేరకు నీలకంఠ నగర్ ప్రాంతంలో పలు చోట్ల వెలగని వీధి దీపాల సమస్యను గుర్తించి సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పలు వీధి దీపాలకు మరమ్మతులు చేయడంతో పాటు, అవసరమైన చోట్ల నూతన వీధి దీపాలను ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా గంకల కవిత అప్పారావు మాట్లాడుతూ, వార్డు అభివృద్ధే లక్ష్యంగా ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందిస్తూ ఎండలను కూడా లెక్కచేయకుండా అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. ఎలక్ట్రికల్ కార్మికులతో కలిసి నూతన విద్యుత్ దీపాల ఏర్పాటు పూర్తిచేసినట్లు చెప్పారు. భవిష్యత్తులో వీధి దీపాల సమస్య తలెత్తకుండా శాశ్వత చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.




పెరుగుతున్న ఎండల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా ఆరోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే వార్డులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వీధి దీపాల మరమ్మతులు చేపట్టిన అధికారులను వార్డు ప్రజల తరఫున అభినందించారు.


గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని, కొన్ని సమస్యలను నేరుగా పరిష్కరిస్తూ మరికొన్నింటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నామని తెలిపారు. వార్డు ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా నేరుగా తనను సంప్రదించాలని కోరారు.

ప్రజల ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకుంటున్న గంకల కవిత అప్పారావు కృషిని వార్డు ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు పాల్గొన్నారు.


# ప్రకృతి వ్యవసాయం లో భాగంగా.మట్టి నమూనాల సేకరణ.

**గుమ్మలక్ష్మీపురం ఫిబ్రవరి 08 పెన్ పవర్.** జిల్లా ప్రకృతి వ్యవసాయ ఆడిసినల్ డీపీఎం.పీ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నేషనల్ మిషన్ నేచురల్ ఫార్మింగ్ లో బాగంగా
గుమ్మలక్ష్మీపురం మండలం
దుడ్డుకల్లుగ్రామంలో కలప వెంకట్రావు కలప రామారావు క్షేత్రంలో మట్టి నమూనా సేకరణ కార్యక్రమమ్ము నిర్వహించారు.ఈ మేరకు అడిషనల్ డిపిఎం ప్రవీణ్ కుమార్.మాట్లాడుతూ దుడ్డుకల్లు పంచాయతీలో 110 మంది రైతుల యొక్క పొలాలలో మట్టి నమూనాలు సేకరించి భూసార పరీక్ష చేయించడం జరుగుతుందనీ పొలంలో మట్టిని సేకరించి ల్యాబ్ కి పంపించటం జరుగుతుంది దీనిని బట్టి పొలం యొక్క స్థితి గతులు తేలుకోవచ్చున్నారు.భూమిలో సేంద్రీయ కర్బన్ శాతం మోతాదు,పోషక లోపాలు ఏమైనా ఉన్నాయా అనేది ఈ భూసార పరీక్ష ద్వారా తెలుసుకోవచ్చునన్ని ఈ విధంగా చేయడం వలన లోపాలను గుర్తించి,నివారణ చర్యలు తీసుకోవడానికి అవకాశం కలుగుతుందని ఆయన అన్నారు.పెట్టుబడులు తగ్గి దిగుబడును పెరగడానికి ఆస్కారం కలుగుతుందని ప్రకృతి వ్యవసాయం చేయటం ద్వారా భూమిలో సూక్ష్మ జీవులు అభివృద్ధి చెందుతాయని,భూమి లో సేంద్రీయ కర్బన శాతం పెరిగి మంచి దిగుబడులు సాధించడమే కాక ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులు పండించడం వల్ల ఉత్పత్తిదారులకు వినియోగదారులకు బహుళ ప్రయోజనాలు కలుగుతాయి న్నారు.రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రకృతి వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అందరు రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించడం జరిగినది.కార్య క్రమంలో,ఎన్ఎఫ్ఏ. జి అన్న పూర్ణ,వై.పి,రవి తేజ ఎఫ్ఎమ్టిలు ఎల్.నరసింహ పి ప్రసాద్,గౌరీ శంకర్ ఐసిఆర్పి లు రైతులు తదితరులు పాల్గొన్నారు.






## భగవాన్ శ్రీ సత్యసాయి ట్రస్టు ద్వారా మంచినీటి కొళాయి ఏర్పాటు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్ ఫిబ్రవరి 8:**గూడెం కొత్తవీధి మండలంలోని సంకాడ పంచాయతీ పరిధిలోని కుమ్మరిపల్లి గ్రామంలో భగవాన్ శ్రీ సత్యసాయి ప్రేమామృత ధార మంచినీటి పథకం ద్వారా మంచినీటి కొళాయిలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని సాయిరాం భక్తుల సమక్షంలో సంకాడ పంచాయతీ జనసేన పార్టీ అధ్యక్షులు ఊలం ఈశ్వర్ రావు పాల్గొన్నారు. మంచినీటి కుళాయిలను ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సాయిరాం భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్న సమారాధన కార్యక్రమంతో పాటు సాంస్కృతిక, భజన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ మంచినీటి పథకం ద్వారా గ్రామ ప్రజలకు పరిశుద్ధమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో భగవాన్ శ్రీ సత్యసాయి ట్రస్టు మారుమూల గ్రామాల్లో చేపడుతున్న సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని ఆయన ప్రశంసించారు.

## నర్సీపట్నంలో బాల్యమిత్రుల ఆత్మీయ కలయిక



**నర్సీపట్నం, పెన్ పవర్ (ఫిబ్రవరి 8) :**స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఉపాధ్యాయుల సన్మాన సభతో పాటు బాల్యమిత్రుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 199293 విద్యా సంవత్సరంలో ఈ పాఠశాలలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. తమకు నాడు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి ముందు పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ విగ్రహాన్ని ప్రారంభించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాడు విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు మరియు పరమపదించిన ఉపాధ్యాయుల జ్ఞాపకార్థం మౌన ప్రార్థన నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ తలుపులు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తాను కూడా ఇదే పాఠశాలలో ఇదే ఉపాధ్యాయుల వద్ద విద్యనభ్యసించి నేడు ఎంఈఓగా పనిచేస్తున్నానని తెలిపారు. తనకు విద్యనందించిన గురువుల సన్మాన సభలో అతిథిగా పాల్గొనడం పూర్వజన్మ సుకృతమని పేర్కొంటూ ఆనందం వ్యక్తం చేశారు.
కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు మాట్లాడుతూ 32 సంవత్సరాల అనంతరం తమను గుర్తించి గురువులుగా గౌరవించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి మంచి ఆలోచనలు రావడం మీ తల్లిదండ్రులు చేసుకున్న పుణ్యఫలమని పేర్కొంటూ భావోద్వేగానికి లోనయ్యారు. తల్లిదండ్రులు, గురువులను పూజించడం ప్రతి ఒక్కరి బాధ్యతని, వారిని గౌరవించినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా అప్పలస్వామి మాస్టారు, నాగేశ్వరరావు మాస్టారు, మూర్తి మాస్టారు, శర్మ మాస్టర్, గంగాధర్, త్రినాథరావు, కామేశ్వరి టీచర్లను ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.

## గాజువాక ఐటీడిపి ఉపాధ్యక్షుడిగా సందీప్

**గాజువాక పెన్ పవర్, ఫిబ్రవరి 08:**పారిశ్రామిక ప్రాంతం గాజువాక నియోజకవర్గం ఐటీ డిపార్ట్మెంట్ వైస్ ప్రెసిడెంట్ గా పల్లా సందీప్ ను నియమించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆదేశాలు జారీ చేశారు.



# సామాన్యుడి జీవన ప్రమాణం




**మెరుగుదలే లక్ష్యంగా 202627 కేంద్ర బడ్జెట్: పెమ్మసాని వ్యాఖ్యలు**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఫిబ్రవరి 08 :**కేంద్ర ప్రభుత్వం 202627 ఆర్థిక సంవత్సరా నికి ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ అభివృద్ధిని వేగవం తం చేసేలా, సామాన్యుడి జీవన ప్రమాణం మెరుగుపడేలా రూపొందించబడిందని పెమ్మ సాని పేర్కొన్నారు. పార్లమెంటులో ఇంగ్లీష్‌లో వివరించే బడ్జెట్ ముఖ్యాంశాలను ప్రజలందరికీ అర్థమయ్యేలా వివరిస్తున్నదే ఈ సమావేశం ప్రధాన ఉద్దేశమన్నారు.మధ్యతరగతి కుటుం బాలు సంతోషంగా జీవించాలి, సామాన్యుడు సుఖంగా ఉండాలి, ప్రపంచ పటంలో భారత దేశం ముందంజలో నిలవాలి అనే లక్ష్యాలతో ఈ బడ్జెట్ రూపొందించబడిందని తెలిపారు. సామాన్యుల నుంచి వ్యాపారవేత్తల వరకూ అందరికీ ఉపయోగపడేలా, జీవన గమనాన్ని వేగవంతం చేసే విధంగా బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయని చెప్పారు.ఇన్సూరెన్స్, ఆరోగ్య బీమా, జీవిత బీమాలపై భారం 'సున్నా'కి తగ్గించడంతో ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. అనేక వస్తువులపై ధరల భారం తగ్గించడంతో ప్రజలపై ఆర్థిక ఒత్తిడి తగ్గుతుం దన్నారు. నిరుద్యోగిత గతంతో పోలిస్తే మూడు శాతం తగ్గిందని వెల్లడించారు.దేశ రక్షణ అత్యంత కీలకమని పేర్కొంటూ రక్షణ బడ్జెట్‌ను 21 శాతం పెంచినట్టు తెలిపారు. రక్షణ రంగంలో కొనుగోలు చేసే పరికరాల్లో 75 శాతం స్వదేశం లోనే తయారవ్వాలన్నదే కేంద్ర ప్రభుత్వ ప్రధాన విధానమన్నారు. ప్రస్తుతం భారతదేశం నుంచి రూ.25 వేల కోట్ల విలువైన రక్షణ ఎగుమతులు జరుగుతున్నాయని చెప్పారు.రైల్వే బడ్జెట్‌ను కూడా 10 శాతం పెంచినట్టు తెలిపారు. దేశవ్యాప్తంగా ఏడు హైస్పీడ్ రైల్వే కారిడార్ల ఏర్పాటు జరుగుతుందని, అందులో ఆంధ్రప్రదేశ్ కూడా ఉండటం గర్వకారణమన్నారు. నరేగా పథకాన్ని విబిజీ రాం జీగా మార్చి అదనంగా రూ.10 వేల కోట్లు కేటాయించినట్టు తెలిపారు. ఈ నిధులతో దేశం, రాష్ట్రాల గతి మారే అవకా శం ఉందన్నారు. ఆరోగ్యం, గ్రామీణాభివృ ద్ధి రంగాలకు కూడా అదనపు బడ్జెట్ కేటాయించా మని చెప్పారు.జగన్మోహన్ రెడ్డి హయాంలో 90కి పైగా ప్రభుత్వ పథకాలు నిలిచిపోయాయ ని, వాటికి సంబంధించిన వడ్డీలు చెల్లించి మరీ కూటమి ప్రభుత్వం తిరిగి అమల్లోకి తీసుకొచ్చిం దన్నారు.ఈ బడ్జెట్ ద్వారా బయో ఫార్మా రంగాన్ని ప్రోత్సహించామని తెలిపారు. ప్రస్తుతం పెరుగుతున్న ఆటో రోగాలకు త్వరితగతిన మందులు అందుబాటులోకి తీసుకొచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కృత్రిమ మేధస్సు, డ్రైవర్ లేని కార్లు వంటి ఆధునిక సాంకేతికతలు దేశంలోకి వస్తున్నా యని తెలిపారు. మొబైల్ ఫోన్ తయారీకి అవసరమైన భాగాలను గతంలో విదేశాల నుంచి దిగుమతి చేసుకునేవారని, ఇప్పుడు దేశంలోనే తయారు చేసే స్థాయికి వచ్చామని అన్నారు.
భారతదేశానికి సంపద అయిన వస్త్ర పరిశ్రమ ను పరిశ్రమల రూపంలో ప్రపంచానికి పరిచయం చేస్తున్నామని, మరిన్ని వస్త్ర పరిశ్రమలను అభివృద్ధి చేసి ప్రపంచ దృష్టికి తీసుకెళ్లాలనే లక్ష్యంతో ఈ బడ్జెట్ రూపొందించబడింద న్నారు. ఇందులో భాగంగా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు రూ.10 వేల కోట్లు కేటాయించామని తెలిపారు.మహిళల సంక్షేమం, అభివృద్ధి దిశగా ప్రతి జిల్లాలో మహిళా వసతి గృహాలు, స్వయం ఉపాధికి అవసరమైన నిధులు కేటాయించామని చెప్పారు. మత్స్యకారులు, పశు పోషణ, కొబ్బరి, జీడిపప్పు వంటి రంగాల్లో సమృద్ధి కలిగేలా అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు.డేటా కేంద్రాలకు పన్ను మినహాయిం పు కల్పించడంతో ఆంధ్రప్రదేశ్‌కు విశేష లాభం చేకూరుతుందని అన్నారు. దీని వల్ల ఉద్యోగా లు పెరిగి అనేక డేటా కేంద్రాలు రాష్ట్రానికి వచ్చే అవకాశాలు ఏర్పడతాయని చెప్పారు. అధిక విలువ కలిగిన వ్యవసాయం దిశగా ఆంధ్రప్రదే శ్‌కు కేంద్ర ప్రభుత్వం సహకరిస్తుందన్నారు.
16వ ఆర్థిక సంఘం ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు అధిక శాతం నిధులు అందేలా నిర్ణయాలు తీసుకుం టున్నామని తెలిపారు. పనులను వేగంగా పూర్తి చేసే రాష్ట్రాలకు మరింత నిధులు కేటాయించే విధానాన్ని కేంద్రం అమలు చేస్తోందన్నారు.
గత 12 ఏళ్లుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో జాతీయ రహదారుల నిర్మాణం వేగంగా జరుగుతోందని, ఇటీవల కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో చేపట్టిన రహదారి నిర్మాణాలు గిన్నిస్ బుక్ రికార్డు నెలకొల్పినట్టు తెలిపారు. దేశంలో ఎప్పుడూ లేనివిధంగా నాలుగు కోట్ల ఇళ్ల నిర్మాణాలు చేపట్టి పేదల కలను నిజం చేస్తున్నామని చెప్పారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి వల్ల దేశంలో, రాష్ట్రంలో అద్భుతమైన అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న అభివృద్ధి, కేటాయిస్తున్న నిధుల పరిమాణం ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.
ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, వైజాగ్ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు పరశురామరాజు, ఉత్తరాంధ్ర సమన్వయకర్త వెంగమాంబ శ్రీనివాస్, భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ కోశాధికారి ఎం. నాగేంద్ర, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల డైరెక్టర్ ఎన్. విజయానంద రెడ్డి, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి సుజాత తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఫిబ్రవరి 08:**విశాఖపట్నం జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం వరకు ఈ కార్య క్రమాలు కొనసాగుతాయని ఆయన వెల్లడించా రు.
ఈ కార్యక్రమాలకు రెవెన్యూ శాఖ అధికారులతో పాటు అన్ని శాఖల జిల్లా అధికారులు హాజరవు తారని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను పూర్తి వివరాలతో సమ ర్పించాలని కలెక్టర్ సూచించారు.అలాగే ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం 'మీ కోసం' కాల్ సెంటర్ (1100) సేవలను, అలాగే మీకోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వెబ్‌సైట్‌ను వినియోగించు కోవాలని ఆయన కోరారు. ప్రజల సమస్యలకు వేగంగా స్పందించి పరిష్కారం అందించడమే ఈ కార్యక్రమాల ప్రధాన లక్ష్యమని కలెక్టర్ తెలిపారు.



## నేడే మాకవరం శ్రీ శ్రీ గంగమ్మ తల్లి ఉత్సవం

- అశేష జనవాహని మధ్య ప్రతి ఏడాది అంగరంగ వైభవంగా జరుగుతున్న ఉత్సవం.
- బుడియాల సందడితో మొదలైన పండగ.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఫిబ్రవరి 08.** అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచంగిపుట్టు మండలం, మాకవరం పంచాయతీ కేంద్రంలో నేడే శ్రీ శ్రీ గంగమ్మ తల్లి ఉత్సవం ప్రారంభమవుతుంది. ఉత్సవానికి సంబంధించి బుడియాలు శనివారం పోలిపుట్టు జంక్షన్ వద్ద సందడి చేశారు. మాకవరం పంచాయతీ కేంద్రంలో ప్రతి ఏడది జరుగుతున్న శ్రీ శ్రీ శ్రీ గంగమ్మ తల్లి ఉత్సవాలను సరిహద్దు గ్రామాలైన అరబీరు, కేందుపుట్టు, రామ్ పుట్టు, దోడిపుట్టు, మేబా, కుంబిరిపడ,అలబీరు, అల్లంగిపడా, లబడ పుట్టు తదితర గ్రామాల ప్రజలు ఐక్యంగా ఎంతో ఉత్సావంగా అట్టహాసంగా, వైభవంగా ఉత్సవానీ నిర్వహిస్తున్నట్లు ఉత్సావ కమిటీ సభ్యులు డి పులంధర్, పి జగత్ రాయ్, గంగాధర్, పరశురాం, రఘుపతి పడాల్, ధనుర్జాయ్, రాజు, రాధాకృష్ణ, రామ్మూర్తి, గణపతి, బాబురావు తెలిపారు. ఏళ్ల తరబడి తమ పితరుల కాలం నుంచి ఉత్సవానికి కొనసాగిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. గంగమ్మ తల్లి ఉత్సవంలో సంస్కృతిక కార్యక్రమాలు, ఒడియా నాటికాలు, బ్యాండ్ మ్యూజిక్ తో దింసా కార్యక్రమం ఉంటుందన్నారు. అశేష జనవాహిని మధ్య సోమవారం జరిగే ఈ ఉత్సవంలో వేల సంఖ్యలో భక్తులు పాల్గొని తమ మొక్కుబలులను తీర్చుకుంటారని వారన్నారు.

## ఇంటెర్న్షిప్ నకు విద్యార్థులకు ఆహ్వానం

- కేదార్శ్రీ కి ఇంటెర్న్షిప్ ధృవ పత్రం అందజేసిన గ్రీన్ క్లైమేట్ టీం.
- విభిన్న రంగాల్లో విద్యార్థులకు ఇంటెర్న్షిప్
- జెవి రత్నం, వ్యవస్థాపక కార్యదర్శి, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ




**విశాఖ పెన్ పవర్ ఫిబ్రవరి 8:**ఇంటెర్న్షిప్ నకు విద్యార్థులకు ఆహ్వానం పలుకుతున్నామని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల మైదానం లోని ఎ హబ్ వద్ద ప్రకృతి రైతులు సంతలో గో ఆధారిత ప్రకృతి రైతులు సంఘం జిల్లా అధ్యక్షులు దాట్ల సుబ్రహ్మణ్య వర్మ చేతుల మీదుగా సోషల్ వర్క్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని కేదార్శ్రీ కి ఇంటెర్న్షిప్ పూర్తి చేసిన సందర్భంగా ధృవ పత్రం అందజేసిన అనంతరం ఆయన మాట్లాడారు.
విభిన్న రంగాల్లో విద్యార్థులకు గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ ఇంటెర్న్షిప్ కు అవకాశం కలిగిస్తుంది అన్నారు. ప్రధానంగా సోషల్ వర్క్, అగ్రికల్చర్, హార్టికల్చర్, ఎన్విరాన్మెంట్, బయోడైవర్సిటి తదితర రంగాలకు చెందిన విద్యార్థులకు ఇంటెర్న్షిప్ నకు తమ సంస్థ ఆహ్వానం పలుకుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రకృతి ఆధారంగా పంటలు పండించే రైతులు పాల్గొన్నారు.

## పద్మనాభం మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నిర్మాణ వేగవంతం

**పద్మనాభం, పెన్ పవర్, ఫిబ్రవరి 08 :**పద్మనాభం మండలం కేంద్రమైన కాంప్లెక్స్ సమీపంలో మండల తెలుగుదేశం పార్టీ కార్యా లయం నిర్మాణ పనులు చురుగ్గా సాగుతు న్నాయి దీనిలో భాగంగా ఆదివారం స్లాబ్ కార్యక్రమం పూర్తి చేశారు ఈ కార్యక్ర మానికి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని పూజా కార్యక్రమం నిర్వ హించి పనులు ప్రారంభించారు ఈ భావన నిర్మాణం కార్యకర్తల ఆర్థిక సహాయంతో జరిగిం దని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోరాడ రమణ ఆదివారం తెలిపారు



# విశాఖ పర్యాటక కేంద్రాల అభివృద్ధిపై మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి సమీక్ష



కైలాసగిరి గ్లాస్ బ్రిడ్జ్ పరిశీలన, 100 ఎలక్ట్రిక్ బస్సుల మంజూరు

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఫిబ్రవరి 08 :**విశాఖపట్నం జిల్లాలో పర్యాటక రంగ అభివృ ద్ధిపై రాష్ట్ర రవాణా శాఖ మరియు యువజన క్రీడల మంత్రివర్యులు మండపల్లి రాంప్ర సాద్ రెడ్డి శుక్రవారం విస్తృతంగా పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన కైలాసగిరి పర్యాటక కేంద్రాన్ని సందర్శించి, ఇటీవల నిర్మిం చిన ఆకర్షణీయమైన గ్లాస్ బ్రిడ్జ్‌ను పరిశీలించా రు.పర్యాటకులను మరింత ఆకర్షించేలా కైలాస గిరిని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. ఇదే తరహా అభివృద్ధి కార్యక్రమాలను జిల్లాలోని ఇతర ప్రముఖ పర్యాటక కేంద్రాల్లోనూ అమలు చేయా లని కోరారు. పర్యాటకులకు రవాణా సౌకర్యా లు మరింత మెరుగుపడాలనే లక్ష్యంతో కైలా సగిరి సహా ఇతర పర్యాటక ప్రాంతాలకు ఏపీ ఎస్‌ఆర్టీసీ బస్సుల సంఖ్యను పెంచుతామని మంత్రి తెలిపారు. కొత్త బస్సులు అందుబాటు లోకి రాగానే పర్యాటక ప్రాంతాలకు ప్రత్యేకంగా కేటాయించి సేవలను విస్తరిస్తామని చెప్పారు.

ఈ సందర్భంగా విశాఖపట్నం జిల్లాకు 100 ఎలక్ట్రిక్ బస్సులు మంజూరైనట్లు మంత్రి ప్రకటించారు. భవిష్యత్తులో అవసరాన్ని బట్టి మరిన్ని బస్సులను కూడా విశాఖకు కేటా యిస్తామని స్పష్టం చేశారు. ఎలక్ట్రిక్ బస్సుల ద్వారా పర్యావరణహిత రవాణాతో పాటు పర్యాటక రంగానికి మరింత ఊపునిస్తామని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారులతో పాటు వి.ఎం.ఆర్.డి.ఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, పార్వతీపురం శాసనసభ్యులు బూనే విజయ్ కుమార్, ఏపీఎస్ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీమతి విజయ గీత, విశాఖపట్నం రీజనల్ మేనేజర్ బి. అప్పలనాయుడు, అసిస్టెంట్ మేనేజర్ మూర్తి, చీఫ్ సెక్యూరిటీ ఇన్‌స్పెక్టర్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు చీరల పంపిణీ చేసిన వైసీపీ నాయకులు



**గాజువాక పెన్ పవర్, ఫిబ్రవరి 08:**మహావిశాఖ నగరపాలక సంస్థ 72వ వార్డు అఫీషియల్ కాలనీలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు రమణారెడ్డి అతని మనవడు కుషాల్ పుట్టినరోజు సందర్భంగా పేదలకు చీరలు భోజనాలు సమకూర్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా విచ్చేసిన మాజీ శాసనసభ్యుడు తిప్పలు నాగిరెడ్డి , 72వ వార్డు వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ సిరట్ల శ్రీనివాస్ చేతులుమీదుగా సుమారు 60 మందికి చీరలు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామిరెడ్డి, మల్లేశ్వరరావు, రేవతి, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి జోలికెళ్లొద్దు... భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు...!

- వారపు సంతలో గిరిజనులతో మాట్లాడుతున్న కొయ్యూరు సీఐ మంప ఎస్సై
- యువతకు వాలీబాల్ కిట్లు పంపిణీ చేసిన పోలీసులు





**కొయ్యూరు, పెన్ పవర్ ఫిబ్రవరి 8 :** యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని వాటి వల్ల భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని కొయ్యూరు సీఐ శ్రీనివాస్ మంప ఎస్సై శ్రీనివాస్ గిరిజనులకు హితబోధ చేశారు. ఆదివారం మండలంలోని రాజేంద్రపాలెం వారపు సంతలో గిరిజనులతో సమావేశమై ఈ సందర్భంగా సిఐ, ఎస్సై మాట్లాడుతూ... సైబర్ మోసాలపై వాటి నుంచి తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు, వాహనాలు నడిపేవారు లైసెన్స్ తప్పనిసరని, అలాగే ద్విచక్ర వాహనాలు నడిపే వాళ్ళు హెల్మెట్ ధరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు వాటి వల్ల ప్రమాదాలు జరిగినప్పుడు మృత్యువాత పడే అవకాశం ఉండదన్నారు, మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులకు ఈ సందర్భంగా తెలిపారు, మహిళలపై జరిగే దాడులు గురించి పోలీస్ శాఖకు తెలియపరిస్తే పోలీసులు తగు భద్రత చర్యలు చేపడతారని ఈ సందర్భంగా వివరించారు. ముఖ్యంగా గంజాయి సాగు రవాణా వంటి వాటికి గిరిజన యువత దూరంగా ఉండాలని హితబోధ చేశారు దానివల్ల మీ జీవితాలు నాశనం చేసుకోవద్దని గిరిజనులను కోరారు.

యువతకు వాలీబాల్ కిట్లు పంపిణీ :

మండలంలోని బూదరాళ్ల పంచాయితీ పరిధిలో కొత్తపల్లి, చల్దిగెడ్డ యువత వాలీబాల్ కిట్టు కావాలని పోలీసులకు అడగగా వెంటనే స్పందించిన కొయ్యూరు సీఐ శ్రీనివాస్, మంప ఎస్సై సిదరి శ్రీనివాస్ వాలీబాల్ కిట్టు అందించారు ఈ సందర్భంగా వారు పోలీస్ శాఖకు కృతజ్ఞతలు తెలిపారు.

## కుయిలంగిలో నీటి సమస్య పరిష్కరించిన సర్పంచ్

- పంచాయతీ నిధులనుండి నీటి వనరులను మరమ్మతులు చేపట్టి గ్రామంలో నీటి సరఫరా.
- సర్పంచ్ ను కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు.




**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఫిబ్రవరి 08.**మండలంలో గల జోలపుట్టు పంచాయితీ కుయిలంగి గ్రామంలో నీటి సమస్యను పరిష్కరించినట్లు పంచాయతీ సర్పంచ్ దొర నీలకంఠం తెలిపారు. ఆదివారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలో మంచినీటి సరఫరా చేసే మోటార్ షార్ట్ సర్క్యూట్ వల్ల కాలిపోవటంతో వారం రోజుల పాటు గ్రామస్తులు మంచినీటికి ఇబ్బందిపడ్డారని అన్నారు. ఈ విషయం గ్రామస్తులు తమ దృష్టికి తీసుకువచ్చారని, దీంతో ఆదివారం గ్రామంలో పర్యటించి నూతన మోటార్, ఫ్యానల్ బోర్డు, 2 గెట్ వాల్ తో పాటు 120 మీటర్ల కరెంట్ వైర్ ను పంచాయతీ నిధుల నుండి ఏర్పాటు చేసి గ్రామంలో నీటిని సరఫరా చేశామన్నారు. తక్షణమే స్పందించి గ్రామం నీటి సమస్యను పరిష్కరించి, నీటి సరఫరా చేసిన సర్పంచ్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## భీమిలి నూకాలమ్మ తల్లి ఉత్సవాలు...!





- భీమిలి ఎమ్మెల్యే గంటాతో ఉత్సవకమిటీ బేటి

**భీమిలి, పెన్ పవర్, ఫిబ్రవరి 08:** భీమిలి గ్రామదేవత శ్రీ నూకాలమ్మ తల్లి ఉత్సవాలకు సంబందించిన పోస్టర్ ను భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు చేతులమీదుగా విశాఖలో ఉన్న వారి నివాసం వద్ద ఉత్సవకమిటీ సభ్యుల సమక్షంలో ఆవిష్కరించారు. అనంతరం ఉత్సవకమిటీ సభ్యులు గంటా నూకరాజు, మారోజు సత్యప్రసాద్(గొల్లబాబు), శిల్లా కరుణాకర్ రెడ్డి, గాడు యశ్వంత్, ఉసిరికల బంగార్రాజు (తాతాజి)లు జాతరకు

సంబందించిన వివరాలు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకి వివరించారు.

భీమిలి శ్రీ నూకాలమ్మ తల్లి ఉత్సవాలు అంటే క్రమశిక్షణకు, హుందాతనానికి మారుపేరని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అనేక జిల్లాల నుండి వేల సంఖ్యలో భక్తులు అమ్మవారి దర్శనం కోసం, జాతర చూడటానికి వస్తారని అన్నారు. వారికి కనీస సౌకర్యాలు కలిపించవలసిన అవసరం ఉందని అన్నారు. దేవాలయం దేవాదాయ శాఖ పరిధిలో ఉండటం వలన ఇంకా మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేసేవిధంగా ఎండోమెంట్ అధికారుల ద్రుష్టికి తీసుకొని వెళ్లాలని కోరారు. మార్చి 17 నుండి 20వరకు జరుగు ఈ ఉత్సవాలు చూడటానికి అధికసంఖ్యలో భక్తులు రావడం వలన భీమిలి జోన్ 3వ వార్డులో రెండుపూటలు మున్సిపల్ కులాయిలు ద్వారా మంచినీరు సరఫరా చేయాలని అన్నారు. పండగ నాలుగురోజులు 24 గంటలు ఆర్టీసి బస్సులు నడిచేవిధంగా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. పారిశుధ్యం మెరుగు పర్చేవిధంగా, విద్యుత్ కు అంతరాయం లేకుండా తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అదేవిదంగా భారీ స్థాయిలో ఊరేగింపు ఉంటుందని అన్నారు. రోజుకు 3 లేక 4 స్టేజ్ కార్యక్రమాలు ఉంటాయని వివరించారు. మార్చి 18 నుండి 20వ తారీకు వరకు అమ్మవారి దర్శనం కోసం వేలసంఖ్యలో భక్తులు విచ్చేస్తారని దీనికి కావలసిన అనుమతులు మరియు పూర్తిస్తాయి పోలీస్ ప్రొటెక్షన్ ఇప్పించాలని కోరారు. భక్తుల మనోభావాలకు దగ్గరగా ఉత్సవాలు చేస్తున్నామని తమరు మా నియోజకవర్గంకి శాసనసభ్యులుగా ఉండటం మా అదృష్టమని అన్నారు. తమరు గౌరవ అధ్యక్షులుగా వ్యవహరించే ఈ ఉత్సవాలు ఘనంగా జరుపుటకు అహర్నిశలు కష్టపడి పనిచేస్తున్నామని తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో ఉత్సవకమిటీ సభ్యులతో పాటు చురకల రమణ, గాడు సన్యాసినాయుడు, గొలగాని నరేంద్రకుమార్, మారోజు సంజీవ్ కుమార్, కనకల అప్పలనాయుడు, అల్లిపిల్లి వేణుబాబు, వాడమొదలు సత్యారావు, కాసరపు ఎల్లాజీ, కొక్కిరి అప్పన్న, నొల్లి రమణ, అర్ధపాకల గురునాధరావు, గాడు ఆనంద్, అప్పికొండ సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నీలకంఠాపురం ఆశ్రమ పాఠశాలలో అశ్లీల నృత్యాలు.



**గుమ్మలక్ష్మీపురం, కురుపాం ఫిబ్రవరి 08 పెన్ పవర్.** కురుపాం మండలం నీలకంఠాపురం గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో జరిగిన అశ్లీల నృత్యాలు ఆలస్యంగా వెలుగులోకి వచ్చాయి.పదవ తరగతి విద్యార్థుల ఫేర్వెల్ ఫక్షన్ లో ఇలా రికార్డింగ్ డ్యాన్స్ లు ఏర్పాటు చేయడంతో అటు గిరిజన సంఘాలు ఇటు విద్యార్థి సంఘాలు భగ్గుమన్నాయి.వివరాల్లోకి వెళితే పదవ తరగతి వీడ్కోలు కార్యక్రమంలో భాగంగా కొందరు ఉపాధ్యాయులు ఒడిస్సా రాష్ట్రం నుండి హిజ్రాలను తీసుకొచ్చి పాఠశాలలో స్టేజ్ ఏర్పాటు చేసి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంలో అర్ధ నగ్నంగా నృత్యాలు చేయించారు.ఈ కార్యక్రమం నిర్వహించేందుకు ఉపాధ్యాయులు ఒక్కొక్క విద్యార్థి నుండి డబ్బులు పోగు చేశారు.విద్యార్థుల తరగతుల ప్రకారంగా

10th--1000/-
9th--500/-
8th--300/-
7th--200/-
6th 150/-
5,4,3th-100/-డబ్బులు వసులు చేసిమరీ ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించడం పట్ల తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయులు దగ్గరుండి మరీ ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలను ప్రోత్సహించడం ఉపాధ్యాయ వృత్తికే తలమానికమని ఇంకా విద్యార్థుల భవిష్యత్తు ఎలా ఉంటుందని స్థానికులు తీవ్ర విమర్శలు చేస్తున్నారు.విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దాల్సిన తల్లి తండ్రి స్థానంలో ఉన్న ఉపాధ్యాయులే ఇంతటి అగత్యాలకు పాల్పడితే తమ మీద నమ్మకంతో బాధ్యతగా పిల్లలను అప్పగిస్తే ఉపాధ్యాయులు మా పిల్లలకు క్రమశిక్షణ నేర్పించాల్సింది పోయి ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలు నేర్పిస్తారా అంటూ విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తు.ఇంతటి అగత్యానికి పాల్పడిన ఉపాధ్యాయులను విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గిరిజన సంఘ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## పూర్ణామార్కెట్‌లో శ్రీ దుర్గాలమ్మ రాటోత్సవం ఘనంగా ప్రారంభం

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఫిబ్రవరి 08 :**పూర్ణామార్కెట్ సమీపంలోని శ్రీ దుర్గాలమ్మ వారి ఆలయంలో వార్షిక జాతరోత్సవాలు భక్తిశ్రద్ధలతో, నేత్రపర్వంగా ప్రారంభమయ్యాయి. ఫిబ్రవరి 8వ తేదీ నుంచి 16వ తేదీ వరకు ఉత్సవాలు కొనసాగనున్నట్లు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పైలా శేఖర్ బాబు తెలిపారు. ఉత్సవాల లో భాగంగా ఫిబ్రవరి 15వ తేదీన మహాశివరాత్రి వేడుకలు, 16వ తేదీన ప్రధాన వార్షిక జాతర ఘనం గా నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. జాతరోత్సవాల సందర్భంగా ఆదివారం ఉదయం 9.10 గంటలకు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో రాటోత్సవ మహోత్సవం నిర్వహించారు.

ఈ రాటోత్సవ కార్యక్రమానికి ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ చైర్మన్, దక్షిణ నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి సీతంరాజు సుధాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు కార్పొరేటర్ విల్లూరు భాస్కరరావు, రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ బుచ్చ రామురెడ్డి, 35వ వార్డు జనసేన అధ్యక్షులు లంక త్రినాద్, వార్డు బీజేపీ అధ్యక్షులు చిన్నారావు, జనసేన సీనియర్ నాయకులు కడవల రఘు, మాజీ



ట్రస్టు బోర్డు సభ్యులు బత్తి మంగరాజు తదితరులు పాల్గొన్నారు.భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొనడంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది. ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు ఆలయ అధికారులు తెలిపారు.


## కీ.శే.బంటుపల్లి సత్యవతి కి నివాళులు అర్పించిన మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు





**ఆనందపురం, పెన్ పవర్, ఫిబ్రవరి 08:**ఆనందపురం మండలం గొట్టిపల్లి పంచాయతీ (గొట్టి పిల్లి కళ్ళాలు) కు చెందిన సీనియర్ నాయకులు (గ్రంథాలయం మాజీ చైర్మన్) బంటుపల్లి మణి శంకర్ నాయుడు మాతృమూర్తి కీ.శే బంటుపల్లి సత్యవతి పెద్ద కర్మ (దశ దిన) కు హాజరై ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు నివాళులు అర్పించారు.అనంతరం మణి శంకర్ నాయుడు కుటుంబం తో సంభాషించి దైర్యం చెప్పారు ఈ కార్యక్రమం లో పార్టీలకు అతీతంగా నాయకులు అవంతి తోపాటు పాల్గొన్నారుద

## కార్మికులకు నష్టం కలిగే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి.



**అరకులోయ పెన్ పవర్ 8:**దేశంలో వ్యవసాయ రంగం తర్వాత మోటార్ ట్రాన్స్పోర్ట్ రంగంలో దేశంలో నాలుగు కోట్ల మంది పైగా ఉపాధి పొందుతున్నారని. డ్రైవర్లు, వనర్ కమ్ డ్రైవర్, ఆటో, టాక్సీ, మెకానిక్, లారీ, ట్రక్ గూడ్స్, ఉపాధి పొందుతున్నారని నరేంద్ర మోడీ నాయకత్వం బిజెపి ఎన్ డి ఏ బిజెపి కూటమి పరిపాలన వచ్చిన తర్వాత మోటార్ కార్మికులపై తీవ్రమైన భారాలు మోపుతున్నారని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి ఉమామహేశ్వరరావు తెలిపారు ఆదివారం ఎండపల్లి వలస రైల్వే స్టేషన్ వద్ద మోటార్ వర్కర్స్ తో మాట్లాడారు. మోటర్ వెహికల్ సవరణ చట్టం 2023 తీసుకొచ్చి కార్మికులపై తీవ్రమైన నష్టం కలిగించిందని అన్నారు. అంతేకాకుండా మన దేశ మార్కెట్లో యాగ్రి గే టర్స్ అనుమతించడం ద్వారా వాళ, ఉబర్ వంటి విదేశీ సంస్థలు అనుమతించడం వలన స్వయం ఉపాధి పొందుతున్న ఆటో, టాక్సీ ఒంటి కార్మికులు ఉపాధి నష్టం కలిగిందని తెలిపారు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్స్ తీసుకొచ్చి కార్మికులకు తీవ్రమైన నష్టం కలిగించిందని ఇప్పటివరకు ఉన్న కార్మిక హక్కులు రద్దు అవుతున్నాయని తెలిపారు. ట్రాన్స్పోర్ట్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వారికి రక్షణగా సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మె లో మోటార్ కార్మికులు అందరూ పాల్గొని విద్యుత్ చేశారు. ఈ సమావేశంలో వాయుపుత్ర మోటార్ యూనియన్ అధ్యక్షులు నాగార్జున, గిరి, తదితరు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర ప్రాంత తెలుగునాడు





- కార్మిక సంఘాల మండలి సమావేశం
- కార్మిక హక్కుల పరిరక్షణకు సంఘాల బలోపేతం అవసరం నేతల పిలుపు

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఫిబ్రవరి 08 :**విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉత్తరాంధ్ర ప్రాంత తెలుగు నాడు కార్మిక సంఘాల మండలి సమావేశం శనివారం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి రాష్ట్ర తెలుగు నాడు కార్మిక సంఘాల మండలి అధ్యక్షులు, భవన నిర్మాణ తదితర కార్మికుల సలహా సంఘ అధ్యక్షులు గొట్టుముక్కల రఘు రామరాజు అధ్యక్షత వహించారు.పార్టీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి, మాజీ శాసన మండలి సభ్యులు పరుచూరి అశోక్ బాబు, మాజీ శాసన మండలి సభ్యులు దువ్వవరపు రామా రావు , రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండి నజీర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సమావేశంలో ఉమ్మడి ఉత్త రాంధ్ర జిల్లాల నుంచి పార్లమెంటు నియోజక వర్గాల తెలుగు నాడు కార్మిక సంఘాల అధ్యక్షు లు, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర కమిటీ సభ్యులు, వివిధ పరిశ్రమల కార్మిక సంఘాల ప్రతినిధులు, అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన పథకం కార్మికులు సహా అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

కార్మికుల పక్షాన సంఘాల కీలక పాత్ర రాష్ట్ర అధ్యక్షులు రఘురామరాజు మాట్లాడుతూ, గత ప్రభుత్వ పాలనలో కార్మి కులపై జరిగిన వివక్షకు వ్యతిరేకంగా తెలుగు నాడు కార్మిక సంఘాలు చేపట్టిన బస్సు యా త్రలు, పాదయాత్రలు ప్రజల్లో చైతన్యాన్ని కలిగించాయని తెలిపారు. ఈ ఉద్యమాలు పార్టీ విజయానికి కీలకంగా నిలిచాయని అన్నారు. భవిష్యత్తులో అన్ని వర్గాల కార్మికులకు సంఘం అండగా ఉంటుందని, అంగన్వాడీ, ఆశా, మ ధ్యాహ్న భోజన కార్మిక రంగాల్లో సంఘాలను మరింత బలోపేతం చేస్తామని వెల్లడించారు.

పార్టీ కార్మిక సంఘాల అనుబంధం మరింత పటిష్టం మాజీ శాసన మండలి సభ్యులు దువ్వవరపు రామారావు మాట్లాడుతూ, నారా లోకేష్ పార్టీ కార్యక్రమాల పర్యవేక్షణ బాధ్యతలు చేప ట్టిన తర్వాత అనుబంధ సంఘాలపై ప్రజల్లో విశ్వాసం పెరిగిందని పేర్కొన్నారు. మేడే వేడు కలు సహా పార్టీ కార్యక్రమాలను తెలుగు నాడు కార్మిక సంఘాలు ముందుండి నిర్వహించడమే పార్టీ ఘన విజయానికి కారణమని తెలిపారు. సీనియర్ నాయకులకు నామినేటెడ్ పదవులు వచ్చేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

నిజమైన కార్మిక నాయకులుగా ఎదగాలి ప్రత్యేక అతిథి పరుచూరి అశోక్ బాబు మాట్లాడుతూ, "పార్టీ బలంతో కాకుండా పార్టీకి బలంగా నిలవాలి. మీ అసలు బలం మీ సభ్యత్వంలోనే ఉంది" అని సూచించారు. కా ర్మికుల న్యాయం కోసం అవసరమైతే సొంత పార్టీ ప్రభుత్వం మీద కూడా పోరాడాల్సి ఉంటుందని, అలా చేసినప్పుడే నిజమైన కార్మిక నాయకులుగా ఎదుగుతారని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ రంగాల్లో పనిచేస్తున్న మూడు లక్షల మంది మహిళా కార్మికులను తెలుగు నాడు కార్మిక సంఘాల్లోకి తీసుకువచ్చి సంఘాలను ఏర్పాటు చేసి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చా రు. వచ్చే రెండేళ్లలో సంఘాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

పూర్తి మద్దతు హామీ రాష్ట్ర తెలుగుదే శం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండి నజీర్ మాట్లాడుతూ, ఉత్తరాంధ్ర ప్రాంతంలోని అన్ని తెలుగు నాడు కార్మిక సంఘాలకు పార్టీ తరపున పూర్తి మద్దతు అందిస్తామని హామీ ఇచ్చారు.

ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు విల్లా రామ్మోహన్ కుమార్, శివాజీ , మాసవరపు అప్పలనాయుడు, విశాఖ జిల్లా అధ్యక్షులు నక్క లక్ష్మణరావు , ప్రధాన కార్యదర్శి కొర్రాయి నాగార్జున రావు, విజయనగరం జిల్లా అధ్యక్షు లు జగన్నాథరావు, అరకు జిల్లా అధ్యక్షులు మండేపూరి స్వామి, పార్టీ కార్యాలయ కార్యద ర్శి బండారు అప్పారావు , అనకాపల్లి జిల్లా నాయకులు రోంగలి గోపాలకృష్ణ, బోజంకి సూర్యనారాయణ, నమ్మి సింహాద్రి, ఉప్పిలి రామకృష్ణ, పంచదార ఉగ్రహం, బలి రెడ్డి సత్యనారాయణ, చింతలపూడి శివకుమార్ నౌకాశ్రయ, ఉక్కు కర్మాగార కార్మిక నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు, అంగన్వాడీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## గిరిజన యువతి యువకులకు శిక్షణ కార్యక్రమం ప్రారంభం.



**గుమ్మలక్ష్మీపురం ఫిబ్రవరి 08 పెన్ పవర్.** మండల కేంద్రంలో గల యూత్ ట్రైనింగ్ సెంటర్(వైటీసీ)గిరిజన యువతి యువకుల శిక్షణ శిబిరాన్ని ప్రభుత్వ విప్ &కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజన యువతీ యువకులు నైపుణ్యాభివృద్ధి శిక్షణను సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలను మెరుగుపర్చుకోవాలని సూచించారు.ఫోర్ వీలర్ డ్రైవింగ్,టూ వీలర్ టెక్నీషియన్ ట్రైనింగ్,అగర్‌బత్తీ తయారీ,ఫినాయిల్ తయారీ వంటి శిక్షణ కార్యక్రమాలు యువతకు స్వయం ఉపాధికి బలమైన పునాది వేస్తాయని తెలిపారు.శిక్షణ పూర్తయ్యాక ఉపాధి అవకాశాలు సులభంగా లభిస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్ పర్సన్ కద్రక కళావతి,మండల కన్వీనర్ అడ్డాకుల నరేష్,మాజీ సమితి అధ్యక్షులు వెంపటాపు భారతి,తోటపల్లి దేవస్థానం అభివృద్ధి కమిటీ సభ్యులు ఆరిక జానకి,మాజీ బిజెపి జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షులు నిమ్మక సింహాచలం,సుబ్బలక్ష్మి, తోయక కామేష్,మండంగి ప్రసాద్,తోయక జమ్మయ్య, ఐటిడిఎ ఏపీఓ,శిక్షణకు సంబంధించిన అధికారులు,కూటమి నాయకులు,కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో గిరిజన యువత పాల్గొన్నారు.

## నర్సీపట్నంలో లయన్స్ క్లబ్ నవ్య రజతోత్సవ వేడుకలు





**నర్సీపట్నం, పెన్ పవర్ ( ఫిబ్రవరి 08) :**లయన్స్ క్లబ్ రీజనల్ కాన్ఫరెన్స్ మరియు లయన్స్ క్లబ్ నవ్య రజతోత్సవ వేడుకలు నర్సీపట్నంలో అట్టహాసంగా జరిగాయి. స్థానిక సాంప్రదాయ ఫంక్షన్ హాల్‌లో ఈ వేడుకలు నిర్వహించారు. రీజనల్ చైర్‌పర్సన్ చెరుకూరి ఇందిర సారథ్యంలో లయన్స్ క్లబ్ నవ్య స్థాపించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లయన్ విజయకుమార్ రాజు హాజరయ్యారు. ప్రోగ్రాం చైర్మన్‌గా లయన్ డి. రాఘవేంద్రరావు, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ 316ఎ గవర్నర్ డి. సూర్యప్రకాశ్ పాల్గొన్నారు. పి.డీ.జీ.లు లయన్ డాక్టర్ రాఘవేంద్రరావు, అధికార గోపాలరావు, వి. ఉమామహేశ్వరరావు, వి.ఎస్. నూకరాజు, డి.ఎస్.ఎస్.సి. వర్మ, ఉషా, సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ శ్రీనివాస్, మినర్వ రమేష్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

నర్సీపట్నం, నవ్య నర్సీపట్నం, తుని, ఏలేశ్వరం బనానా ల్యాండ్, అడ్డరోడ్డు, ప్రత్తిపాడు, చోడవరం, అన్నవరంసత్యదేవ తదితర ప్రాంతాలకు చెందిన లయన్స్ క్లబ్స్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి విజయవంతం చేసిన లయన్ సిహెచ్. సన్యాసపాత్రుడు, లయన్ చెరుకూరి సతీష్, ఇందిరా మరియు నవ్య లయన్స్ క్లబ్ సభ్యులను సభలోని ప్రముఖులందరూ ప్రత్యేకంగా అభినందించారు.

ఈ కార్యక్రమానికి మాస్టర్ ఆఫ్ సర్మనీగా లయన్ డాక్టర్ సాధిమా మరియు లయన్ పి.వి.ఎం. నాగజ్యోతి వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి 300 మందికి పైగా లయన్స్ క్లబ్ సభ్యులు హాజరయ్యారు.


## "ఆరోగ్యమే మహాభాగ్యం" కార్యక్రమంలో వైద్య పరీక్షలు.





**గుమ్మలక్ష్మీపురం ఫిబ్రవరి 08 పెన్ పవర్.** మండలంలో రేగిడి ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాలలో ఆరోగ్యమే మహాభాగ్యం అనే కార్యక్రమంలో భాగంగా రేగిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ బి రాజ్ మనోహర్,ఆధ్వర్యంలో హెల్త్ స్క్రీనింగ్ నిర్వహించారు,ఈ మేరకు డాక్టర్ రాజ్ మనోహర్ మాట్లాడుతూ.పాఠశాలలో విద్యార్థినులకు ఆరోగ్య సమస్యల పై అలాగే చిన్న చిన్న అనారోగ్య సమస్యలపై పరీక్షిస్తూ వైద్యం చేయడం జరిగిందని,మలేరియా లెప్రసీ,పచ్చకామెర్లు,డయేరియా,వడదెబ్బ,మరియు ు టిబి.వంటి వ్యాధుల లక్షణాల గురించి విద్యార్థులకు వివరిస్తూ అవగాహన కల్పించామన్నారు.ఎటువంటి చిన్న సమస్య వచ్చినా తక్షణమే ఆరోగ్య కేంద్రానికి సంప్రదించాలని,అలాగే వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు మనం ఉండే పరిసర ప్రాంతాలను కూడా ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్ రాజ్ మనోహర్ వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వైద్య సిబ్బంది ఎస్.రమణ హెచ్ ఎస్,రాధాకృష్ణ ఉమా హెచ్ వి,కావేరి,ఏఎన్ఎం.రాధా ఎం.ఎల్.హెచ్.పి,ఆన్. పాల్గొన్నారు.

## గణపయ్యకు ఘనంగా లక్ష పుష్పార్చన





**ఎల్. కోట, పెన్ పవర్, ఫిబ్రవరి 08:**మండలం లోని సీతా గొర్లెవానిపాలెం గ్రామంలో లో వెలసిన శ్రీ సంపత వినాయక స్వామి వారి 17 వ వార్శికోత్సవం ఆలయ ధర్మకర్త జీ ఎస్ పి నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది, వేద మాత్రాలతో ఆలయ ప్రాంగణం అలుముకుంది, ముందుగా విగ్నేశ్వర పూజ, అనంతరం మండపారాధన, పంచామృతాలు, లక్ష్మీగణపతి యాగం తో ప్రారంభించిన శ్రీ నరేంద్రసరస్వతీ ఘనాపాటి వారి చేతులమీదుగా చెయ్యడం జరిగింది.. కాగా ప్రతీ సంవత్సరం, కుంకుమార్చన లేదా రుద్రాభిషేకం ఇలా ఒక్కోసారి ఒక్కోలా చేస్తుండటం అనవయితీ కాగా ఈ వార్షకోత్సం లో ప్రత్యేకంగా లక్ష పుస్పార్చన చెయ్యడం ప్రత్యేక సంతరించుకుంది, ఈ కార్యక్రమంలో చాలా మంది దంపతులు,మరియు గ్రామ ప్రజలు పాల్గొని భక్తి శ్రద్దలతో పూజలు చేశారు, అనంతరం అన్నసమారాధన లో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి

మండల ప్రెసిడెంట్ రామ్మూర్తి, కళ్లేపల్లి ఎంపీటీసీ జక్కన కన్నబాబు, విశాఖపట్నం నుంచి కొందరు ప్రముఖులుపాల్గొని స్వామివారిని కొనియాడారు.

## వచ్చే 2029 లోను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేలా సమిష్టి కృషి



- ఘనంగా జరిగిన తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యవర్గం ప్రమాణస్వీకారం
- అధ్యక్షుడు బొడ్డు తో సహా 44 మంది సభ్యులు ప్రమాణం
- హాజరైన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా
- కూటమి నాయకులు కార్యకర్తలు

**రాజమహేంద్రవరం, పెన్ పవర్ ఫిబ్రవరి 9:**కేంద్రంలోనూ , రాష్ట్రంలోను మోడీ, చంద్రబాబు నాయకత్వాలకు మద్దతిస్తూ వచ్చే 2029 లోను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేలా కూటమి పార్టీలతో సమిష్టి కృషి చేస్తామని తూర్పుగోదావరి జిల్లా దేశం పార్టీ నూతన జిల్లా అధ్యక్షుడు బొడ్డు వెంకటరమణ చౌదరి స్పష్టం చేశారు. తూర్పుగోదావరి జిల్లా కూటమీ పార్టీ నాయకుల, కార్యకర్తల సమక్షంలో అధ్యక్షుడు బొడ్డు, ప్రధాన కార్యదర్శి కాశి నవీన్ కుమార్ లతో సహా మరో 44 మంది జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం ఆదివారం స్థానిక చెరుకూరి వీర్రాజు కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది. వీరి చేత మాజీ ఎమ్మెల్సీ రెడ్డి సుబ్రమణ్యం ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లాలో తెలుగుదేశం పార్టీ కూటమి పార్టీలతో కలిసి గత 20 24 ఎన్నికల నాటి గుణపాటాన్ని వైసీపీకి

మరోసారి చెప్పాలన్నారు. బొడ్డు వెంకటరమణ సమర్ధుడైన ఆయన నేతృత్వంలో తెలుగుదేశం పార్టీ జిల్లాలో బలోపేతం అవుతుందని విశ్వాసం ఉందన్నారు. జిల్లా కార్యవర్గంలో అన్ని వర్గాల వారికి సమన్యాయం జరిగిందని, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన అధ్యక్షుడు బొడ్డు మాట్లాడుతూ, జిల్లావ్యాప్తంగా త్వరలో గ్రామ, మండల స్థాయిలో విస్తృతంగా పర్యటించి కూటమి నాయకులను, కార్యకర్తలతో సమన్వయం చేసుకొని మరోసారి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేలాగా సమిష్టి కృషి జరుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి శ్రీనివాసు, మద్దిపాటి వెంకటరావు, శిరీష దేవి, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు,

నాయకులు గన్ని కృష్ణ, నీరుకొండ వీరన్న చౌదరి, కే హారిక, బూరుగుపల్లి శేషారావు, యర్ర వేణుగోపాల రాయుడు, కుడిపూడి సత్తిబాబు, నిమ్మలపూడి గోవిందు, కొయ్యల రమణ , మొహమాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# టీ20 వరల్డ్ కప్: ఆఫ్ఘనిస్థాన్ పై న్యూజిలాండ్ ఈజీ విక్టరీ

**183 పరుగుల భారీ లక్ష్యాన్ని 5 వికెట్లు కోల్పోయి ఛేదించిన కివీస్**

**ఆఫ్ఘన్ బ్యాటర్ గుల్బదిన్ నయీబ్ (63) మెరుపు ఇన్నింగ్స్**

**కివీస్ విజయంలో కీలక పాత్ర పోషించిన సీఫర్ట్ (65), ఫిలిప్స్ (42)**

**13 బంతులు మిగిలి ఉండగానే మ్యాచ్‌ను ముగించిన న్యూజిలాండ్**



**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 ప్రపంచకప్‌లో న్యూజిలాండ్ గెలుపు బోణీ కొట్టింది. చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఆఫ్ఘనిస్థాన్‌పై 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. 183 పరుగుల భారీ లక్ష్యాన్ని కివీస్ జట్టు 17.5 ఓవర్లలోనే ఛేదించి టోర్నీలో తమ తొలి గెలుపును నమోదు చేసుకుంది. భారీ లక్ష్యఛేదనలో బరిలోకి దిగిన న్యూజిలాండ్‌కు ఆరంభంలోనే షాక్ తగిలింది. 14 పరుగులకే ఓపెనర్ ఫిన్ అలెన్ (1), రచిన్ రవీంద్ర (0) వికెట్లను కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ దశలో వికెట్ కీపర్ టిమ్ సీఫర్ట్ (65), గ్లెన్ ఫిలిప్స్ (42) అద్భుతమైన భాగస్వామ్యం నెలకొల్పారు. వీరిద్దరూ దూకుడుగా ఆడి జట్టును విజయానికి చేరువ చేశారు. చివర్లో డారిల్ మిచెల్ (25 నాటౌట్), కెప్టెన్ మిచెల్ శాంట్నర్ (17 నాటౌట్) వేగంగా ఆడి మరో 13 బంతులు మిగిలి ఉండగానే జట్టుకు విజయాన్ని అందించారు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఆఫ్ఘనిస్థాన్‌కు మంచి ఆరంభం లభించలేదు. అయితే, మిడిల్ ఆర్డర్‌లో గుల్బదిన్ నయీబ్ విధ్వంసకర ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. కేవలం 35 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సర్లతో 63 పరుగులు చేసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. అతనికి తోడుగా సెదికుల్లా అటల్ (29), రసూలీ (20) రాణించడంతో అఫ్గాన్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 182 పరుగుల భారీ స్కోరు సాధించింది. కివీస్ బౌలర్లలో ఫెర్గూసన్ రెండు వికెట్లు పడగొట్టాడు.

# అండర్-19 ప్రపంచకప్ 'టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్'.. చోటు దక్కించుకున్న భారత యువ త్రయం

**ఐసీసీ అండర్-19 టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్‌లో ముగ్గురు భారత ఆటగాళ్లకు చోటు**

**ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా నిలిచిన వైభవ్ సూర్యవంశీ**

**జట్టుకు కెప్టెన్‌గా రన్నరప్ ఇంగ్లండ్ ఆటగాడు థామస్ రేవ్ ఎంపిక**

**భారత్, ఇంగ్లండ్ నుంచి ముగ్గురేసి ఆటగాళ్లు.. ఆఫ్ఘన్ నుంచి ఇద్దరు**



**హైదరాబాద్ పెన్ పవర్:** అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ), 2026 అండర్-19 పురుషుల ప్రపంచకప్ 'టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్'ను ప్రకటించింది. ఈ ప్రతిష్ఠాత్మక జట్టులో ముగ్గురు భారత యువ ఆటగాళ్లు చోటు దక్కించుకున్నారు. టోర్నీ ఆసాంతం అద్భుత ప్రదర్శన కనబరిచిన వైభవ్ సూర్యవంశీ 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్'గా ఎంపికయ్యాడు. ఇంగ్లండ్‌తో జరిగిన ఫైనల్‌లో కేవలం 80 బంతుల్లో 175 పరుగుల విధ్వంసకర ఇన్నింగ్స్‌తో అతను అందరి దృష్టిని ఆకర్షించాడు. భారత్ నుంచి వైభవ్‌తో పాటు ఆల్‌రౌండర్ కనిష్క్ చౌహాన్, స్పిన్నర్ హెనిల్ పటేల్ కూడా ఈ 12 మంది సభ్యుల జాబితాలో స్థానం సంపాదించారు. కనిష్క్ బ్యాట్, బంతితో కీలక సమయాల్లో రాణించగా, హెనిల్ పటేల్ టోర్నీలో 11 వికెట్లు పడగొట్టాడు. ముఖ్యంగా యూఎస్ఏతో జరిగిన మ్యాచ్‌లో 16 పరుగులకే 5 వికెట్లు తీసి అద్భుత ప్రదర్శన చేశాడు.
రన్నరప్‌గా నిలిచిన ఇంగ్లండ్ నుంచి కూడా ముగ్గురు ఆటగాళ్లకు ఈ జట్టులో చోటు లభించింది. టోర్నీలో 66 సగటుతో 330 పరుగులు చేసిన థామస్ రేవ్‌ను ఈ జట్టుకు కెప్టెన్, వికెట్ కీపర్‌గా ఎంపిక చేశారు. సెమీఫైనల్‌లో ఆస్ట్రేలియాపై అతను సాధించిన అజేయ శతకం ఇంగ్లండ్ విజయంలో కీలక పాత్ర పోషించింది. టోర్నీలో 444 పరుగులతో అత్యధిక పరుగులు సాధించిన బ్యాటర్‌గా నిలిచిన బెన్ మాయెస్, 16 వికెట్లతో అగ్రస్థానంలో నిలిచిన బౌలర్ మ్యానీ లమ్స్‌డెన్ కూడా ఈ జట్టులో ఉన్నారు. సెమీఫైనల్ చేరి సంచలనం సృష్టించిన ఆఫ్ఘనిస్థాన్ నుంచి ఇద్దరు ఆటగాళ్లు ఎంపికయ్యారు. టోర్నీలో రెండు సెంచరీలు సాధించిన ఫైసల్ ఖాన్ షినోజాదా, 14 వికెట్లు పడగొట్టిన నూరిస్తానీ ఒమర్జాయ్ తమ ప్రదర్శనలతో సెలక్టర్లను మెప్పించారు. ఆస్ట్రేలియా కెప్టెన్ ఆలివర్ పీక్ (రెండు సెంచరీలు), పాకిస్థాన్ బౌలర్ అలీ రజా (13 వికెట్లు), వెస్టిండీస్ స్పిన్నర్ విటెల్ లావ్స్ (10 వికెట్లు), శ్రీలంకకు చెందిన విరన్ చాముదిత ఈ జాబితాలోని ఇతర ఆటగాళ్లు. ఇయాన్ బిషప్, ఆండీ ఫ్లవర్ వంటి మాజీ దిగ్గజాలతో కూడిన ప్యానెల్ ఈ జట్టును ఎంపిక చేసింది.

**ఐసీసీ అండర్-19 టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్ ఇదే..**

వైభవ్ సూర్యవంశీ (భారత్), విరన్ చాముదిత (శ్రీలంక), ఫైసల్ ఖాన్ షినోజాదా (ఆఫ్ఘనిస్థాన్), థామస్ రేవ్ (కెప్టెన్, వికెట్ కీపర్, ఇంగ్లండ్), ఆలివర్ పీక్ (ఆస్ట్రేలియా), బెన్ మాయెస్ (ఇంగ్లండ్), కనిష్క్ చౌహాన్ (భారత్), నూరిస్తానీ ఒమర్జాయ్ (ఆఫ్ఘనిస్థాన్), విటెల్ లావ్స్ (వెస్టిండీస్), అలీ రజా (పాకిస్థాన్), మ్యానీ లమ్స్‌డెన్ (ఇంగ్లండ్), హెనిల్ పటేల్ (భారత్).

# అభిమానులకు గుడ్ న్యూస్.. టీ20 వరల్డ్ కప్ లో భారత్ తో ఆడేందుకు పాక్ ఒప్పుకున్నట్టే!




**హైదరాబాద్ పెన్ పవర్:** క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌పై నెలకొన్న ఉత్కంఠకు దాదాపు తెరపడింది. టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా ఈ హైవోల్టేజ్ మ్యాచ్‌ను ఫిబ్రవరి 15న నిర్వహించడం దాదాపు ఖాయమైంది. దీనికి సంబంధించిన తుది ఏర్పాట్లపై ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయి. కొలంబో వేదికగా ఈ మ్యాచ్ జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) వర్గాలు తెలిపాయి. "ప్రస్తుతం సమావేశాలు జరుగుతున్నాయి. భారత్-పాకిస్థాన్ మ్యాచ్ ఫిబ్రవరి 15న జరిగేందుకు 99 శాతం అవకాశం ఉంది" అని పీసీబీ వర్గాలు ఐఏఎన్ఎస్‌కు వెల్లడించాయి. అయితే, అంతకుముందు బంగ్లాదేశ్‌కు సంఘీభావంగా భారత్‌తో మ్యాచ్ ఆడబోమని పాకిస్థాన్ ప్రభుత్వం షరతు విధించడంతో, ఫిబ్రవరి 15న కొలంబోలో జరగాల్సిన మ్యాచ్‌లో తాము పాల్గొనబోమని పీసీబీ ప్రకటించింది. ఈ నిర్ణయంపై అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) తీవ్రంగా స్పందించింది. ఇలా ఎంపిక చేసిన మ్యాచ్‌లలోనే ఆడతామనే వైఖరి ప్రపంచ స్థాయి టోర్నమెంట్ స్ఫూర్తికి విరుద్ధమని హెచ్చరించింది. ఈ నిర్ణయం పాకిస్థాన్ క్రికెట్‌పై దీర్ఘకాలిక ప్రభావం చూపుతుందని, సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించింది. ఇదిలా ఉండగా, ఈ టోర్నమెంట్‌లో పాకిస్థాన్ తన తొలి మ్యాచ్‌లో నెదర్లాండ్స్‌పై మూడు వికెట్ల తేడాతో అతికష్టం మీద గెలిచింది. మరోవైపు, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (84లి) అద్భుత ఇన్నింగ్స్‌కు తోడు, మహమ్మద్ సిరాజ్ (3/29) రాణించడంతో భారత్ తమ తొలి మ్యాచ్‌లో యూఎస్ఏపై 29 పరుగుల తేడాతో విజయం సాధించింది. భారత్, పాకిస్థాన్ జట్లు టోర్నమెంట్‌లో గ్రూప్ ఏ లో ఉన్నాయి. ఈ గ్రూప్‌లో నమీబియా, నెదర్లాండ్స్, యూఎస్ఏ ఇతర జట్లు. భారత్‌తో కలిసి శ్రీలంక ఈ టోర్నీకి సహ-ఆతిథ్యం ఇస్తుండగా, పాకిస్థాన్ తన మ్యాచ్‌లన్నీ శ్రీలంకలోనే ఆడనుంది.

**మానస వారణాసి కొత్త చిత్రాలకు విశేష స్పందన లభిస్తోంది**



# అక్కడా మీనాక్షి పాదం మోపుతోందా?



హర్యానా బ్యూటీ మీనాక్షి చౌదరి ప్రతిభకు తగ్గ అవకాశాలు అందుకోవడంలో వెనుకబడుతోంది. చిన్న సినిమాతో నటిగా ప్రయాణం మొదలు పెట్టిన అమ్మడు అనతి కాలంలో స్టార్ హీరోలకు ప్రమోట్ అయినా? ఇంకా ఆస్టార్ లీగ్ లో మాత్రం చేరలేదు. సెకెండ్ లీడ్స్ లోనే కంటున్యూ అవుతోంది. వెనుక వంద కోట్ల క్లబ్ లో చేరిన చిత్రం ఉన్నా? ఛాన్సులు అందుకోవడంలో వెనుకబడిందంటే? అదృష్టం కలిసి రాకనే అనాలి. ఇటీవలే విడుదలైన -అనగనగా ఒక రాజు-తోనూ మంచి విజయాన్ని అందుకుంది. సంక్రాంతికి రిలీజ్ అయిన సినిమా విమర్శకుల ప్రశంస లందుకుంది. మీనాక్షి పాత్రకు మంచి పేరొచ్చింది. కానీ అమ్మడి తాజా లైనప్ చూస్తే మాత్రం ఖాళీగానే ఉంది. ప్రస్తుతం చేతిలో ఉంది -వృషకర్మ- ఒక్కటే. ఇందులో యువ సామ్రాట్ నాగచైతన్యకు జోడీగా నటిస్తోంది. ఈ చిత్రం మినహా కొత్త ప్రాజెక్టే ఏది చేతిలో లేదు. ఈ సినిమా విజయం సాధించినా? వెంటనే మరో సినిమాకు సైన్ చేసే గ్యారెంటీ కూడా కనిపిం చడం లేదు. ఇవన్నీ అమ్మడు ముందుగానే గెస్ చేసిందో ఏమోగానీ తాజాగా మీనాక్షి చౌదరి ఫోకస్ శాండిల్ వుడ్ పై మళ్లించినట్లు కనిపిస్తోంది. కన్నడ స్టార్ రక్షిత్ హీరోగా నటించనున్న సినిమాలో హీరోయిన్ ఛాన్స్ అందుకుందని వార్తలొస్తున్నాయి. కిరణ్. రాజ్. కె ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు. గతంలో ఇద్దరి కాంబినేషన్ లో రిలీజ్ అయిన -777చార్లీ- భారీ విజయం సాధించిన సంగతి తెలిసిందే. కన్నడలో మరో 100 కోట్లు రాబట్టిన చిత్రాల జాబితాలో చార్లీ నిలిచింది. ఈ నేపథ్యంలోనే రక్షిత్ తో మరోప్రాజెక్ట్ ప్లాన్ చేస్తున్నాడు. ఇందులో హీరోయిన్ గా తొలుత కన్నడ నటినే తీసుకో వాలనుకున్నారు. కానీ మీనాక్షి చౌదరి ఆ పాత్రకు పర్ఫెక్ట్ గా సూటవ్వడంతో ఆమెని ఎంపిక చేస్తున్నట్లు తెలుస్తోంది. మీనాక్షికి సరైన సమయంలో వస్తోన్న అవకాశం ఇది. ఇప్పటికే తెలుగు సహా తమిళ్ లో కూడా సినిమాలు చేసింది. కానీ కోలీవుడ్ లో కూడా బిజీ అవ్వలేదు. బాలీవుడ్ లో అదృష్టాన్ని ఆరంభంలోనే నిరూపించుకునే ప్రయత్నం చేసింది. -అప్ స్టేర్స్- అనే చిత్రంతోనే చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చింది. అటుపై బాలీవుడ్ లో అవకాశాలు అందుకోవడంలో విఫలమైంది. దీంతో టాలీవుడ్ పై దృష్టి పెట్టింది. ఇప్పుడిక్కాడా ప్రతికూల పరిస్థితులు ఏర్పడ టంతో? కన్నడ మార్కెట్ లోకి ఎంటర్ అవుతుంది. మరి అక్కడైనా కలిసొస్తుందా? లేదో చూడాలి. ప్రస్తుతం అన్ని చోట్ల హీరోయిన్ల మధ్య తీవ్రమైన పోటీ ఉంది. ఎక్కడ అవకాశాలు వస్తే అక్కడికి జంప్ అవుతున్నారు. మడి కట్టుకుని కూర్చోకుండా పని చేస్తున్నారు. కానీ మీనాక్షి చౌదరి మాత్రం గ్లామర్ ఎలివేషన్లకు దూరంగా ఉంటుంది. అదే అమ్మడికి టాలీవుడ్ లో ప్రతికూలంగా మారింది.

**ఎత్నిక్ స్పెండర్‌లో టైమ్‌లెస్ గాంభీర్యం**



Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publishers Flat No : 504, Bharat Towers, 5th Lane Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh - 530016, And Published At FLAT NO. 31, RAJEEV NAGAR, VISAKHA A COLONY, NEAR JAMATHOTA, KILLIPALEM PANCHAYAT, PATHAPATNAM, SRIKAKULAM DIST. "PEN POWER" vide PRGI Registration No. "APTEL/25/A4918" Editor: GANTYADA APPARAO. e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965PANCHAYAT, PATHAPATNAM, SRIKAKULAM DIST. Editor GANTYADA APPARAO.e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965